# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 11 సంచిక : 148 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | బుధవారం 30 సెప్టెంబర్ 2026 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:11 Issue : 148 30-09-2026 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## ఏపీలో స్థానిక ఎన్నికలపై వార్తలు నిరాధారం: రాష్ట్ర ఎన్నికల సంఘం

అమరావతి సెప్టెంబర్ 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




ఏపీలో స్థానిక ఎన్నికలపై వస్తున్న వార్తలు నిరాధారమైనవని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఎన్నికలు రెండు నెలలు ఆలస్యమవుతాయనే ప్రచారం నిజం కాదని పేర్కొంది. స్థానిక ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని మీడియా సమావేశాల ద్వారానే వెల్లడిస్తామని తెలిపింది. ఈ విషయంపై ఎవరైనా అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.



## మాది పేదలకు పట్టాభిషేకం...

## వాళ్లది విధ్వంసంతో

# రక్తాభిషేకం

- సంక్షేమానికి-సంక్షోభానికి వ్యత్యాసం చూడండి... మంచికి అండగా నిలవండి
- ప్రధాని మోదీ సహకారం... నా అనుభవం... పవన్ హుషారుతో రాష్ట్రాభివృద్ధి
- నాడు వందల కిలో మీటర్లు... నేడు వేల కిలో మీటర్లలో సీసీ రోడ్ల నిర్మాణం
- 2024 కంటే కూటమికి ఆదరణ పెరిగింది... స్థానిక ఎన్నికల్లోనూ కూటమిదే హవా
- ఉదయగిరి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఉదయగిరి సెప్టెంబర్ 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కూటమి ప్రభుత్వం పేదలకు పట్టాభిషేకం చేస్తుంటే.. మరోవైపు కొందరు విధ్వంసంతో రక్తాభిషేకం చేస్తామంటున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నాటి విధ్వంసానికి, నేటి వికాసానికి.. నాటి సంక్షోభానికి, నేటి సంక్షేమానికి మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనించాలని పిలుపునిచ్చారు. రాజకీయాలను నేరమయం చేసేవారెవరో, రాజకీయాలతో ప్రజల జీవితాలను మార్చేవారెవరో ప్రజలు గమనించాలని అన్నారు. అభివృద్ధికి అడ్డొస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, మంచికి మద్దతుగా నిలవాలని సీఎం చంద్రబాబు కోరారు. పల్లె పండుగ-3.0 కార్యక్రమం సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గం, వరికుంటపాడు మండలం, రామాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో గత ప్రభుత్వ తీరును ముఖ్యమంత్రి చంద్రబాబు ఎండగట్టారు. ఓటమి చెందిన తర్వాత కూడా వైసీపీ చేస్తున్న విధ్వంసాన్ని... కుట్రలను సభికులకు వివరించారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని గుర్తించడంతోపాటు... వాళ్ల కుట్రలను కూడా గమనించాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... 2024 ఎన్నికలకు ముందు కూటమిగా ఏర్పడి ప్రధాని నరేంద్ర మోదీ, తాను, పవన్ కళ్యాణ్ ప్రజల ముందుకు వచ్చామని, రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చామని చెప్పారు. ప్రజలు ఎన్నడూ ఇవ్వనంత మెజార్టీని 2024 ఎన్నికల్లో కూటమికి అందించారని, 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో చరిత్ర సృష్టించారని తెలిపారు. నాడు ప్రజలు అద్భుతమైన గెలుపును

2 లో..






## వైసీపీ ఐదేళ్ల కంటే.. ఈ రెండేళ్లలోనే

## పదింతల రోడ్ల నిర్మాణం

- పల్లె పండుగ 1.0, 2.0తో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులు
- 100 రెట్లు ఎక్కువగా మినీ గోకులాలు
- ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో 6,500 కి.మీ. సీసీ రోడ్ల నిర్మాణం
- అడవి తల్లిబాటలో 1,500 కి.మీ.కు పైగా రహదారుల నిర్మాణం
- గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పల్లె పండుగ 3.0
- పల్లె పండుగ 3.0లో 6 వేల కి.మీ. సీసీ రోడ్లు, 9,500 కి.మీ. బీటీ రోడ్లు
- 22,500 మినీ గోకులాలు.. 50 వేల ఎకరాల్లో పండ్ల తోటలు
- కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణ అభివృద్ధికి భారీ కార్యాచరణ
- ప్రజల భాగస్వామ్యంతోనే పారదర్శక గ్రామీణ అభివృద్ధి
- అభివృద్ధి పనుల నాణ్యతపై ప్రజల పర్యవేక్షణ అవసరం
- ఉదయగిరి వేదికగా రూ.11,085 కోట్ల పల్లెపండుగ 3.0కు శ్రీకారం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో కలిసి పనులు ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ఉదయగిరి సెప్టెంబర్ 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



'పల్లెల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి పునాది. ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడేలా, ప్రతి గ్రామం స్వయం సమృద్ధి సాధించేలా సమగ్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రహదారులు, తాగు నీరు, వ్యవసాయం, ఉపాధి, పరిశుభ్రత, మౌలిక వసతులతోపాటు పర్యాటక రంగానికీ ప్రాధాన్యం ఇస్తూ గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చే లక్ష్యంతో 'పల్లె పండుగ 3.0'కు శ్రీకారం చుట్టామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. పల్లె బలపడితేనే రాష్ట్ర భవిష్యత్తు బలపడుతుందనే సంకల్పంతో ప్రతి పల్లెను అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. మంగళవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరిలో పల్లెపండుగ 3.0 కార్యక్రమం ద్వారా 11,085 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో కలిసి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు

మిగతా 2లో..



## పాలనలో కొత్త ఒరవడి...

## నైపుణ్యాలే అభివృద్ధికి చోదకశక్తి



- టెక్నాలజీతో పాలనా విధానాలు మరింత సరళీకృతం
- పౌరసేవల్లో నాణ్యతే సామర్థ్యాల పెరుగుదలకు గీటురాయి
- మిషన్ కర్మయోగి దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ తొలి సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్‌లో ఏపీకి మొదటి స్థానం, తదుపరి స్థానాల్లో కర్ణాటక, ఒడిశా
- సీఎం చేతుల మీదుగా అవార్డులు అందుకున్న మూడు రాష్ట్రాల అధికారులు

విజయవాడ, సెప్టెంబర్ 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

దేశాభివృద్ధిలో వచ్చే 20 ఏళ్లు అత్యంత కీలకమని, ఈ కాలంలో ప్రభుత్వ వ్యవస్థలు, సంస్థల్లో విప్లవాత్మక మార్పులు రావాల్సిన అవసరం ఉందని ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దేశ ప్రజల ఆకాంక్షలు వేగంగా మారుతున్నాయని, వాటికి అనుగుణంగా ప్రభుత్వ పాలనా విధానాలు, ప్రక్రియలు, ఉద్యోగుల నైపుణ్యాలు కూడా నిరంతరం మెరుగుపడాలని పేర్కొన్నారు. సాంకేతికతను వినియోగించుకోవడంతో పాటు పాత విధానాలు, అనవసర నిబంధనలను సరళీకరించి పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో కెపాసిటీ బిల్డింగ్

2 లో..




## వైసీపీ నేత కాకుమాను కుటుంబానికి

## జగన్ పరామర్శ

- ఇటీవల కన్నుమూసిన వైసీపీ ప్రచార విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కాకుమాను రాజశేఖర్
- ఒంగోలులో కాకుమాను నివాసానికి వెళ్లిన జగన్
- కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా

ఒంగోలు, సెప్టెంబర్ 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



వైసీపీ అధినేత జగన్ ఈరోజు ఒంగోలులో పర్యటించారు. ఇటీవల మరణించిన పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కాకుమాను రాజశేఖర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఒంగోలులోని రాజశేఖర్ నివాసానికి వెళ్లిన జగన్, ఆయన కుటుంబ సభ్యులను కలిసి సానుభూతిని తెలియజేశారు. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. కాగా, విజయవాడలో సెప్టెంబర్ 21న డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ చేపట్టిన నిరసనలో జరిగిన తోపులాట అనంతరం రాజశేఖర్ అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలిసిందే. రాజశేఖర్ గతంలో లిడ్?క్యాప్ ఛైర్మన్‌గా కూడా పనిచేశారు.

## దసరా, దీపావళికి

# ప్రత్యేక రైళ్లు..



అమరావతి, సెప్టెంబర్ 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మచిలీపట్నం కర్నూలు ఎక్స్‌ప్రెస్ రైలు సేవలను ప్రారంభించాలని దక్షిణ తీర రైల్వే నిర్ణయించడం కోస్తా మరియు రాయలసీమ ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ కొత్త ట్రై-వీక్లీ ఎక్స్‌ప్రెస్ ద్వారా రెండు ప్రాంతాల మధ్య ప్రయాణ సౌలభ్యం మరింత మెరుగుపడుతుంది. మొత్తం 499 కిలోమీటర్ల దూరం సాగే ఈ రైలు విజయవాడ మీదుగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తుంది. ఈ రైలు మచిలీపట్నంలో సోమ, బుధ, శనివారాల్లో సాయంత్రం 04:55 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 05:45 గంటలకు కర్నూలు సిటీ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో మంగళ, గురు, ఆదివారాల్లో ఉదయం 09:30 గంటలకు కర్నూలు సిటీలో బయలుదేరి రాత్రి 21:35 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. ఈ రైలు గుడివాడ, విజయవాడ, నరసరావుపేట, వినుకొండ,

- తరువాయి 2లో..

## సర్కార్ బడి భోజనంలో

# విశాఖదే పైచేయి

అమరావతి, సెప్టెంబర్ 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



:ప్రభుత్వ పాఠశాలల్లో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక సర్వే నిర్వహించింది. ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా విద్యార్థులు అలాగే తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ సర్వే ఫలితాలలో విశాఖపట్నం జిల్లా అగ్రస్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. పాఠశాలల్లో అందే ఆహార నాణ్యతపై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.

**ఏ జిల్లాలో ఎంత శాతం మంది సంతృప్తి**

విశాఖపట్నం జిల్లాలో మధ్యాహ్న భోజనంపై ఏకంగా 80.8 శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ తర్వాతి స్థానాల్లో శ్రీకాకుళం 77.5 శాతం, మన్యం 76.9 శాతం, పోలవరం 76.7 శాతం, విజయనగరం 76.5 శాతం సాధించాయి. కొన్ని జిల్లాలలో మాత్రం కొద్దిగా తక్కువ శాతం నమోదు అయింది. అనంతపురం 68.2 శాతం, కర్నూలు 69.3 శాతం, శ్రీసత్యసాయి 70.2 శాతం, ప్రకాశం అలాగే బాపట్ల జిల్లాలలో 71.4 శాతం మంది సానుకూలత తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఈ సర్వే ఫలితాల ద్వారా ఏయే ప్రాంతాలలో మెరుగుదల అవసరమో అధికారులకు స్పష్టమైన అవగాహన వచ్చింది. తక్కువ శాతం నమోదైన జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. విద్యార్థులకు రుచికరమైన అలాగే శుభ్రమైన భోజనం అందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు తగిన చర్యలు వేగవంతం చేస్తున్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా

# వైద్యుల బదిలీలు

- నంద్యాల జీజీహెచ్ సూపరింటెండెంటుగా డాక్టర్ ప్రభాకర్ రెడ్డి
- మచిలీపట్నం జీజీహెచ్ కి డాక్టర్ పద్మశ్రీ
- పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ బుజ్జిబాబు
- పదోన్నతులు పొందిన 9 మంది ఏడీఎంఈల పోస్టింగులను ఆమోదించిన ముఖ్యమంత్రి



అమరావతి, సెప్టెంబర్ 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

నంద్యాల ప్రభుత్వ సర్వజనాసుపత్రి నూతన సూపరింటెండెంటుగా ప్రముఖ కార్డియోథొరాసిక్, వాస్కులర్ సర్జన్ డాక్టర్ సి.ప్రభాకరరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈయన ప్రస్తుతశీ కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. వివిధ ప్రభుత్వ వైద్య కళాశాలు, సర్వజనాసుపత్రుల్లో ప్రొఫెసర్లగా పనిచేస్తోన్న వారిలో తొమ్మిది మంది ఇటీవల అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (ఏడీఎంఈ)గా పదోన్నతులు పొందారు. సీఎం శ్రీ చంద్రబాబు ఆమోదం మేరకు వీరికి పోస్టింగ్ స్థానాలు ఖరారయ్యాయి. ఈ 9 మందిలో ఆరుగురు బీసీ, ఇద్దరు ఎస్సీలు ఉన్నారు.

**పోస్టింగుల వివరాలు**

కర్నూలు ప్రభుత్వ బోధనాస్పత్రి లో ప్రొఫెసర్ గా ఉన్న డాక్టర్ ప్రభాకర్ రెడ్డి నంద్యాల జిజిహెచ్

- తరువాయి 2లో..

## తడి, పొడి చెత్త సేకరణ పై అవగాహన

**అయినవిల్లి, తెలుగు రాష్ట్రం :**



గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచేందుకు తడి, పొడి చెత్త సేకరణకు పంచాయతీ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లకు క్షేత్రస్థాయిలో శిక్షణ ఇచ్చారు. మండలంలోని ఎస్ మూలపోలం గ్రామంలో ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ వద్ద ఎంపీడీవో జి సరోవర్ అధ్యక్షతన మంగళవారం శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్ ను తనిఖీ చేశారు. కేంద్రంలో సేకరించిన సేంద్రియ వ్యర్థాలను సక్రమంగా వినియోగిస్తూ వర్మీ కంపోస్టు తయారీ ప్రక్రియను ప్రారంభించి, నిరంతరం నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. గ్రామ రైతులతో మాట్లాడి, పశువుల పేడను పంచాయతీకి అందిస్తే వర్మీ కంపోస్టు తయారు చేసి, అందులో 70 శాతం రైతులకు, 30 శాతం గ్రామ పంచాయతీకి అందించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. సేంద్రియ వ్యర్థాల సద్వినియోగంతో పాటు నాణ్యమైన ఎరువు లభిస్తుందని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కే సురేష్ మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ వల్ల నేల సారం పెరగడంతో పాటు, పంట ఎదుగుదలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, కార్మికులు, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు

## అమలాపురం సాక్షి విలేకరుల పచ్చకామెర్ల పాత్రికేయత్వం:

### -ఎమ్మెల్యే ఆనందరావుపై విషప్రచారం చేస్తున్న సాక్షి పై కూటమి నేతల తీవ్ర ఆగ్రహం!

**అమలాపురం తెలుగు రాష్ట్రం :**

నియోజకవర్గంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక, ఏ ఎన్నికల్లోనూ కూటమిని ముఖాముఖి ఎదుర్కొనే ధైర్యం లేక "సాక్షి" పేపర్, "సాక్షి" టీవీ విలేకరులు నీచ రాజకీయాలకు దిగజారారని ఆనందరావు అభిమానులు, కూటమి నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పత్రికా స్వేచ్ఛ ముసుగులో ఐటీ యాక్ట్ సెక్షన్ 66ను యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ, ఎమ్మెల్యేపై నిత్యం మానసికంగా దాడి చేస్తూ ఆయన పేరు ప్రతిష్టలను భంగపరిచేలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. అసత్యాల అల్లికలు.. ఫేక్ ఎడిటింగ్‌ల పర్వం:ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతున్న విషయాలను ముక్కలు ముక్కలుగా కోసి, కట్-పేస్ట్ ఎడిటింగ్‌లతో ప్రజలను తప్పుదోవ పట్టించడమే పనిగా పెట్టుకున్నారని కూటమి నేతలు ఆరోపించారు. ఈ తప్పుడు కార్యక్రమానికి స్థానిక సాక్షి విలేకరులైన నిమ్మకాయల సతీష్ బాబు, పరసా సుబ్బారావు, అరిగెల శ్రీనివాసరావు నాయకత్వం వహించడం బాధాకరమని, వారి ఈ వైఖరి జర్నలిజానికే మచ్చ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఈ' వివాదంలి మొన్నటి ప్రజావేదికలో ఎమ్మెల్యే అసలు 'డిఈ' (ఱజు) అనే ప్రభుత్వ ఉద్యోగి పదమే ప్రస్తావించకపోయినా, ఆయన డిఈని తీవ్రంగా దూషించినట్లు సాక్షి టీవీ వీడియోలను తప్పుడు రీతిలో ఎడిట్ చేసి విషప్రచారం చేసింది. కాటన్ దొర వ్యాఖ్యల విపరిణామం: నిన్నటి ప్రజావేదికలో రైతులను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే.. "కాటన్ దొర ఆనకట్ట నిర్మించిన కాలం నుంచి ఇప్పటివరకు డ్రైన్‌ను సముద్రపు మొగ వరకు అధికారులు నోటిఫై చేయలేదు; ఇప్పుడు కూడా నోటిఫై చేయకపోతే డ్రైన్ నుంచి నీరు సముద్రంలోకి వెళ్లదు" అని సమస్యను వివరిస్తే.. దాన్ని పూర్తిగా తిరిగేసి "ఎమ్మెల్యే కాటన్ దొరనే దూషించారు" అంటూ సాక్షి పేపర్, టీవీల్లో తప్పుడు వార్తలను ప్రసారం చేసి ఎమ్మెల్యే ఇమేజ్‌ను దెబ్బతీసే కుట్ర చేశారు. ఒకే కంటితో చూసే విలేకరితనం:వైసీపీ ఎమ్మెల్సీలు, వైఎస్సార్సీపీ మాజీ మంత్రులు, ఇన్‌ఛార్జ్‌లు ఎన్ని తప్పుడు పనులు చేసినా, ఎలాంటి అసత్యాలు మాట్లాడినా ఒక్కసారి కూడా సాక్షి పేపర్‌లో కానీ, టీవీలో కానీ ప్రస్తావించరని విమర్శించారు. కానీ అమలాపురం ఎమ్మెల్యే ప్రజల కోసం ఏ మాట్లాడినా దానిని వక్రీకరించి ఆయన క్యారెక్టర్ అస్సాసిన్ (వ్యక్తిత్వ హననం) చేయడానికి నిత్యం కుట్రలు పన్నుతున్నారని ఫైర్ అయ్యారు. చట్టాన్ని, జర్నలిజం విలువలను కాలరాస్తూ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్న సాక్షి ప్రతినిధులపై చట్టరీత్యా తీవ్ర పరిణామాలు ఉంటాయని, ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని కూటమి నాయకులు హెచ్చరించారు.

## రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి:

### -వైసిపి కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్

**అమలాపురం సెప్టెంబర్ 29 తెలుగు రాష్ట్రం న్యూస్**



నియోజకవర్గం, జనుపల్లి గ్రామంలో పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని అమలాపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ స్వయంగా పరిశీలించారు. పంట పొలాలు మునిగి తీవ్రంగా నష్టపోతున్న రైతులు తమ సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గారిని కలిసి విజ్ఞప్తి చేయగా, "ఇవన్నీ కాటన్ దొర చేసిన తప్పులు" అని వ్యాఖ్యానించడం ఎంతవరకు సమంజసమని ఆ మాటలు వెనక్కి తీసుకోవాలని డాక్టర్ పినిపే శ్రీకాంత్ ప్రశ్నించారు. రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో సమస్యకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, ప్రజాప్రతినిధులపై ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పినిపే శ్రీకాంత్ రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పంటలు నీట మునిగి నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టి,పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగ అధ్యక్షులు జిన్నూరి వెంకటేశ్వరరావు ,గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీను ,సూరిబాబు ,రైతులు పాల్గొన్నారు.

## మునిపల్లి శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం సెప్టెంబర్ 29 తెలుగు రాష్ట్రం న్యూస్- మంగళవారం :**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 3.0" కార్యక్రమంలో భాగంగా ఉప్పలగుప్తం మండలం మునిపల్లి గ్రామంలో రూ. 49 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రోడ్లు, డ్రైన్లు, గ్రామ పంచాయతీ భవనాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 11,085 కోట్ల భారీ నిధులతో "పల్లె పండుగ 3.0" కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి రాజధాని నిర్మాణం మరియు రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే ఉపముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ శాఖామంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల పురోగతికి, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆగిపోయిన అభివృద్ధి పనులన్నీ వేగవంతమయ్యాయని, మున్ముందు మరెన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గంలో చేపట్టే అవకాశం లభించిందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు నిరంతరం అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## టక్కోలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ ఎన్నిక

**సిద్దవటం సెప్టెంబర్ 29: (తెలుగు రాష్ట్రం)**



మండలంలోని టక్కోలి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్ పీ హెచ్ ఎస్ ) లో విద్యా కమిటీ (స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ) ఎన్నికలు నిర్వహించారు. ?ఈ ఎన్నికల్లో టక్కోలి జెడ్పీహెచ్ఎస్ స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ మద్దతుదా రుడు ఎన్నికయ్యారు. అనంత రం పాఠశాల అభివృద్ధికి నూత నంగా ఎన్నికైన ఛైర్మన్, సభ్యులు ఎంతగానో కృషి చేయాలని తెలి పారు. పాఠశాలలో మౌలిక వస తుల కల్పన, విద్యా ప్రమాణాల పెంపునకు నిరంతరం శ్రమించా లని ఈ సందర్భంగా పేర్కొన్నా రు. ?ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి , ఛైర్మన్ దుంపల వెంకట సుబ్బ మ్మ, గంగారపు మహాలక్ష్మి, అండ్లూరి చిన్నపరెడ్డి, శంకర్, బూత్ కన్వీనర్ చంద్రాఓబుల్ రెడ్డి,తదితర నాయకులు, పాఠ శాల ఉపాధ్యాయులు పాల్గొన్నా రు.

## గ్రామీణ ప్రాంతంలో తక్కువ ఖర్చుతో వైద్య సేవలు : డాక్టర్ సూర్యకుమారి

**అయినవిల్లి , తెలుగు రాష్ట్రం :**



అయినవిల్లి మండల కేంద్రమైన ?ముక్తేశ్వరం లాంటి గ్రామీణ ప్రాంతంలో వ్యాపార ధోరణికి స్వస్తి చెప్పి, కేవలం ప్రజారోగ్యమే ధ్యేయంగా అత్యుత్తమ మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చిన డాక్టర్ సి. హెచ్. సూర్యకుమారి (వీదీదీూ, ఖీ.×.ఱ) ఓ గొప్ప సాహసానికి శ్రీకారం చుట్టారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలనే సంకల్పంతో సూర్య హాస్పిటల్స్ ద్వారా ఈ విశేషమైన సేవలను ప్రారంభించి, స్థానికుల మనస్సుల్లో చెరగని ముద్ర వేస్తున్నారు. ?డయాబెటిక్ , జనరల్ వైద్య నిపుణురాలైన డాక్టర్ సూర్యకుమారి నేతృత్వంలో, అనుభవజ్ఞులైన నిపుణుల బృందం ఇక్కడ సేవలు అందిస్తోంది. సీనియర్ సర్జన్ డాక్టర్ బి. రాకేష్ (మీా, ఖీ×ూా+జూా, జుఖీ×ూా+జూా, ఖీహీూా) ఆధునిక లాప్రోస్కోపిక్, జిఐ సర్జరీలను, గైనకాలజీ, ఫెర్టిలిటీ నిపుణురాలు డాక్టర్ బి. శిరీష (ఖీహీూా, ఐహీూా) సంతాన సాఫల్య చికిత్సలు, నార్మల్ డెలివరీలను సులభతరం చేస్తున్నారు. అలాగే ఖ×మీా మాజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. సోనియా (వీదీదీూ, ఇచీదీ) తమ వైద్యానుభవంతో జనరల్ మెడిసిన్ సేవలు అందిస్తున్నారు. ?అత్యవసర సమయాల్లో నగరాలకు పరుగెత్తాల్సిన అవసరం లేకుండా 24/7 ఎమర్జెన్సీ సేవలు, యాక్సిడెంట్, పాయిజన్ కేసులకు తక్షణ చికిత్స అందిస్తున్నారు. అడ్వాన్స్‌డ్ ఆపరేషన్ థియేటర్, ఐసియు (×జఖ), స్పెషల్ రూమ్స్, 24/7 ఫార్మసీ, లాబొరేటరీ, ఈసీజీ వంటి సౌకర్యాలను అత్యంత తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంచారు. రోజువారీ ఓ.పి సేవలు ఉదయం 9 గంటల నుండి అందుబాటులో ఉంటాయి. పూర్తి వివరాలకు 08856 224 108, 9882 101 108 నంబర్లను సంప్రదించాలని డాక్టర్ సూర్యకుమారి కోరారు.




## అమలాపురంలో ఘనంగా వరల్డ్ హార్ట్ డే టూ కే వాకథాన్

### -మిస్ యూనివర్స్ ఇండియా సృజన దేవి సినీ నటి మెహరీన్ కౌర్ ను సన్మానించిన ఎమ్మెల్యే ఆనందరావు




**అమలాపురం సెప్టెంబర్ 29 తెలుగు రాష్ట్రం న్యూస్**



వరల్డ్ హార్ట్ డే పురస్కరించుకుని అమలాపురం కోనసీమ సూర్య గ్లోబల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్కెబి ఆర్ కాలేజ్ దగ్గర నుంచి గడియార స్తంభం వరకు 2కె వాక్ థావన్ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో ప్రముఖ సినీతార మెహరీన్ కౌర్, మిస్ యూనివర్స్ ఇండియా సృజనా దేవి సందడిగా నిలిచారు గుండె ఆరోగ్య అవగాహన ర్యాలీ కార్యక్రమం ఎమ్మెల్యే ఆనందరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజువారి జీవితంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ గుండె ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు మారుతున్న జీవనశైలికి అనుగుణంగా వ్యాయామం మెడిటేషన్, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యమని ప్రజలకు సూచించారు ప్రజల్లో ఆరోగ్యం పై చైతన్యం తెచ్చేలా సూర్య గ్లోబల్ ఆసుపత్రి యాజమాన్యం ఈ ర్యాలీ నిర్వహించడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు మొట్టమొదటిగా విచ్చేసిన సినీనటి మెహరీన్ కౌర్ ను మిస్ యూనివర్స్ ఇండియా సృజనా దేవిని దుస్సాల్వతో సత్కరించి జ్ఞాపకం అందించారు అనంతరం ఎరుపు రంగులు బెలూన్లను గాలిలోకి ఎమ్మెల్యే ఎగరవేశారు ఈ కార్యక్రమంలో సూర్య గ్లోబల్ ఆసుపత్రి వైద్యులు యాజమాన్యం వైశ్య సంఘం నాయకులు ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





## ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం వద్ద కమిషనర్ పి.రవివర్మ గారి అధ్యక్షతన జరిగిన సమావేశమునకు గౌ. ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు శ్రీ దాట్ల సుబ్బరాజు గారు, గౌ.పార్లమెంట్ సభ్యులు శ్రీ గంటి హరీష్ బాలయోగి గారు ముఖ్య అతిథులుగా హాజరైనారు.



**డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం సెప్టెంబర్ 29 (తెలుగు రాష్ట్రం విలేఖరి)**

29 9 2026వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం వద్ద కమిషనర్ పి.రవివర్మ గారి అధ్యక్షతన జరిగిన సమావేశమునకు గౌ. ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు శ్రీ దాట్ల సుబ్బరాజు గారు, గౌ.పార్లమెంట్ సభ్యులు శ్రీ గంటి హరీష్ బాలయోగి గారు ముఖ్య అతిథులుగా హాజరైనారు. శాసనసభ్యులు వారు మాట్లాడుతూ గౌ.ముఖ్యమంత్రి వర్యులు ఇప్పుడు నగర పంచాయతీలో జరుగు అభివృద్ధికి రూ.12 కోట్ల మంజూరు చేశారని అందుకు గాను మొన్న కుప్పం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ గా శంకుస్థాపన చేశారని రూ.12 కోట్లతో వివిధ వార్డులలో చేపట్టే 74 పనులకు (సి.సి. మరియు బి.టి రోడ్లు) గాను ఈరోజు శంకుస్థాపన చేస్తున్నామని, అలాగే వాటర్ ప్రాజెక్ట్, డిగ్రీ కాలేజీ మరియు పార్క్ నిర్మాణం రెండున్నర సంవత్సరాల లోనే సుమారు రూ.257 కోట్లతో అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు వారు మాట్లాడుతూ ఎం.పి లాడ్స్ ద్వారా రూ.ఒక కోటితో రోడ్లు నిర్మాణానికి మంజూరు చేశానని, చేసిన అభివృద్ధి గురించి కూటమి నాయకులు ప్రజలలోకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, మాల కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ, దాట్ల పృధ్వీరాజ్ ,మాజీ చైర్మన్ గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, దొమ్మేటి రమణ కుమార్, టౌన్ అధ్యక్షులు కట్ట సత్తిబాబు,నీటి సంఘం అధ్యక్షులు సరిపెల్ల శ్రీనురాజు, మాజీ కౌన్సిలర్స్ ములపర్తి బాలకృష్ణ, పిల్లి నాగరాజు, జనసేన నాయకులు గోదసి పుండరీష్, గొల్లపల్లి గోపి,ముత్యాల జయలక్ష్మి, కర్రా దుర్గాప్రసాద్, ఎ.ఇ.కే శ్రీనివాస్, జాగు సత్తిబాబు,బడుగు రవి, జనిపల్లి సత్యనారాయణ, ఎస్ సోమయ్య, పితాని రామకృష్ణ ,ప్రసాద్, మాదాల నాగసత్య మంగ కుమారి, బొక్కా రుక్మిణి, మెండి కమల, కే.మల్లీశ్వరి, పెదపూడి రుక్మిణి, కే నాని, దాట్ల బాబు,కడలి నాగు , రెడ్డి సుబ్బారావు, వాసంశెట్టి అమ్మాజీ, తాడి జానకిరామ్ , నిమ్మకాయల విషు, మాదాల పరం కోసం,కాశి లాజర్, పాయసం చిన్ని, ఏడిద శివ, రామాయణం పల్లంరాజు, ఎస్ఎంఎస్ ప్రసాద్, కాశి రామచంద్రరావు, సానబోయిన నానాజీ, గోవ్వాల శ్రీనివాసరావు, సానబోయిన లక్ష్మీనారాయణ, మాదాల బాబి, పాయసం చిన్నజి,జనసేన, బిజెపి నాయకులు,ప్రజలు, మెప్మా ,సచివాలయ మరియు నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర కళాశాలలో యువత భవితకు భరోసా కార్యక్రమం:

### -యువతతో మమేకమైన ఎంపీ హరీష్ మధూర్

**అమలాపురం సెప్టెంబర్ 29 తెలుగు రాష్ట్రం న్యూస్**



స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో అమలాపురం ఎంపి గంటి హరీష్ బాలయోగి ఆధ్వర్యంలో యువత భవితకు భరోసా కార్యక్రమంలో భాగంగా ఎం.పి. హరీష్ బాలయోగి విద్యార్థులుతో మమేకమై యువతకు మా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. పలు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు పలు సూచనలు,సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి మరియు కరస్పాండెంట్ కె.వి.ఆర్.ఎన్.నరసింహారావు(దొరబాబు),వైస్ చైర్మన్ కరాటం.ప్రవీణ్,వరప్రసాద్,శ్రీనివాస్,సంసోను,ఎం.డి.కె.శ్రవణ్ దిలీప్,దేవరపల్లి శాంతి ,కుమార్ తదితరులు పాల్గున్నారు.



పోలవరం, పాడేరు, రాయలసీమ ఉభయ గోదావరి జిల్లాలు
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# ఎస్సీలకు ఆత్మవిశ్వాసం కలిగించడమే ప్రభుత్వ లక్ష్యం:

## -రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి ఎస్ సవిత



కడప కలెక్టరేట్ సెప్టెంబరు 29: (తెలుగు రాష్ట్రం)

తరతరాలుగా భూములను సాగు చేసుకుంటూ హ క్కులు లేక ఇబ్బందులు పడుతు న్న అర్హులైన ఎస్సీ లీజుదారులు, వారి చట్టబద్ధ వారసులకు భూ హక్కులు కల్పించేందుకు ప్రభు త్వం తీసుకున్న నిర్ణయం వారి జీవితాల్లో కొత్త భరోసాను నింపుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత అన్నారు. జెడ్.హెచ్.డీ.సీ. భూములను నిబంధనల మేరకు క్రమబద్ధీక రించి అర్హులకు డీకేటీ పట్టాలు, పట్టాదారు పాస్‌బుక్కులు అం దించేందుకు చర్యలు చేపడు తున్నట్లు తెలిపారు. మంగళవా రం కడప కలెక్టరేట్‌లోని పీజీఆర్ ఎస్ హాలులో జిల్లా స్థాయి అసైన్ మెంట్ సమీక్ష కమిటీ సమావేశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవి త అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జేసీ డా. నిధి మీనా, రెవెన్యూ అధికారులు పాల్గొని జెడ్.హెచ్.డీ.సీ. భూము ల క్రమబద్ధీకరణ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లా డుతూ ఎన్నికల సమయంలో తమ తాతముత్తాతల కాలం నుంచి భూములను అనుభవిస్తు న్నప్పటికీ సరైన హక్కులు లేక భయాందోళనలతో జీవిస్తున్నా మని పలువురు ఎస్సీ కుటుంబా లు తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని తెలిపా రు. వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో అర్హత, భూ స్వాధీనం, రెవెన్యూ రికార్డులు, గ్రామసభల్లో వచ్చిన అంశాలను పరిశీలించి సుమారు 150 మంది లబ్ధిదారులకు 150 ఎకరాల భూమిని అసైన్‌మెంట్ కమిటీ ద్వారా ఆమోదించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికా ర్జునుడు, కడప ఆర్డీవో మురళీ, ఎస్సి కార్పోరే షన్ ఈడీ, డీఆర్డీఏ పీడి రాజ్య లక్ష్మి, డ్వామా పీడి ఆదిశేషారెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

# బీఈడీ ఎంఈడి రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల



కడప ఎడ్యుకేషన్ సెప్టెంబర్ 29: (తెలుగు రాష్ట్రం)

యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ , ఎంఈడి కళాశాలల విద్యార్థుల రెండవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను విశ్వవి ద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మంగళ వారం విడుదల చేశారు. విశ్వవి ద్యాలయంలోని తన ఛాంబర్ లో రెక్టార్ ప్రొఫెసర్ ఎ.జి.దాము, కులసచివులు ఆచార్య ఎన్.సి., గంగిరెడ్డి,పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య టి. లక్ష్మీ ప్రసాద్ తో కలిసి పరీక్షల వివరాలు వెల్లడించారు. బీఈడీ పరీక్షలకు 4524 పంది విద్యార్థు లు హాజరు కాగా 3,792 (83. 82 శాతం)మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అలానే ఎంఈడి పరీక్షలకు 64మంది హాజరు కాగా 22 (34.38 శాతం) మంది ఉత్తీర్ణత సాధించా రు. ఈ పరీక్షలు జులై, ఆగస్టు మాసంలో నిర్వహించినప్పటికీ సకాలంలో సమాధానం పత్రాల మూల్యాంకనం చేసి ఫలితాలు విడుదల చేసిన పరీక్షల విభాగాన్ని అభినందించారు. ఆచార్య టి. లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం వాట్సాప్ (95523 00009) ఇంటిగ్రేటెడ్ సేవల ద్వారా ఫలితాలు వెంటనే సెల్లో పొందవచ్చన్నారు. ఈ కార్యక్ర మంలో పరీక్షల విభాగ సహాయ అధికారులు ఆచార్య సునీత పాల్గొన్నారు.

# ఈ దాడి ఆకతాయి పనా? లేక అక్కసుతో కూడిన పనా?



తెలుగు రాష్ట్రం ప్రతినిధి కడప సెప్టెంబర్ 29 :-

కడప నగరం బళ్లారి రోడ్ లోని మారమ్మ తల్లి గుడి దగ్గర ఉన్న రాష్ట్ర బలిజ జేఏసీ జిల్లా అధ్యక్షుడు గండికోట విజయకుమార్ ఫార్చునార్ వాహనం ఏపీ 31 బివి 5557 సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తీవ్రంగా దాడి చేసి అద్దాలు పగలగొట్టారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు వాహనాన్ని పరిశీలించడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు బాలిశెట్టి హరిప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి బలిజ సంఘం నాయకులు వచ్చి వాహనమును పరిశీలన చేసి దాడిని తీవ్రంగా ఖండించారు. అనంతరం టూ టౌన్ పోలీస్ స్టేషన్కు వెళ్లి కంప్లైంట్ ఇచ్చారు. అనంతరం బాధ్యుడు గండికోట విజయకుమార్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల పరీక్షలకు దీపక్ రెడ్డి వచ్చినపుడు 32, 34, 35 డివిజన్లో మేయర్ గా అభ్యర్థి అవకాశం కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది అన్నారు. గత కొద్ది రోజుల నుంచి మా డివిజన్లో ఉన్న కొంతమంది తెలుగుదేశం నాయుకులతో ఎమ్మెల్సీ సి రామచంద్రయ్య ను కలుస్తున్నారంటూ మా బంధువులను బెదిరిస్తున్నారన్నారు. వీటన్నిటి పైన సమగ్ర విచారణ పోలీసులు చేసి దాడి చేసిన వారిని శిక్షించాలని ఆయన పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

## -జిల్లా ఎస్పీకి బాధితుడు ఆర్. సుబ్బరాయుడు ఫిర్యాదు



తెలుగు రాష్ట్రం ప్రతినిధి కడప సెప్టెంబర్ 29 :-

స్థలం వివాదం నేపథ్యంలో తమ కుటుంబ సభ్యులపై దాడి చేసి గాయపరిచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ యర్రగుంట్ల మండల కేంద్రానికి చెందిన ఆర్. సుబ్బరాయుడు, ఆర్. రమేష్ కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్లో వారు మీడియాతో మాట్లాడుతూఫిర్యాదు వివరాల ప్రకారం.. యర్రగుంట్లకు చెందిన రెడ్డిపల్లి నారాయణమ్మ ఆమె కుమారులు స్థలం వివాదానికి సంబంధించి తమ కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డారని సుబ్బరాయుడు ఆరోపించారు. ఈ ఘటనలో తమ కుటుంబ సభ్యులు గాయపడినట్లు తెలిపారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ తగిన స్పందన లభించలేదని బాధితులు పేర్కొన్నారు. ఈ విషయంపై తమ న్యాయవాది ద్వారా కలెక్టరేట్‌లో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమపై దాడికి పాల్పడిన వారిపై విచారణ జరిపి, చట్టప్రకారం చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు లక్ష్మీదేవి, సరస్వతి తదితరులు జిల్లా పోలీసు ఉన్నతాధికారులను కోరారు.

# ఆంధ్ర విజ్ఞాన సమ్మేళనంలో పత్రసమర్పణం చేసిన విద్వాన్ నాగదాసరి మునికుమార్



కడప కల్చరల్ సెప్టెంబర్ 29: (తెలుగు రాష్ట్రం)

ఆంధ్ర విజ్ఞాన సమ్మేళనం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొ న్నారు. విజయవాడ ప్రణాళికలు వాస్తు శిల్ప విద్యాల యంలో భారత ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ భారతీయ భాషా సమితి విజ్ఞాన భారతి సంయుక్త నిర్వహణలో జరిగిన ఆంధ్ర విజ్ఞాన సమ్మే ళనంలో రెండోవ రోజు కార్యక్రమంలో దేవి భాగవతం వన సంరక్షణ అనే అంశంపై పరిశో ధన పత్రం సమర్పించినట్లు విద్వాన్ నాగదాసరి మునికు మార్ తెలిపారు. దేవీ భాగవతంలో చెప్పినటువంటి తాటి వనం పంచవనాలైన సంతాన వనం, నందన వనం, చైత్రరథ వనం, వైభ్రాజ వనం సర్వతోభద్ర వనం అనే ఐదు వనాల విశిష్టతను వివరించారు.

# పి.గన్నవరం టీడీపీ ఇన్‌చార్జిగా మోకా ఆనంద్ సాగర్

## -సత్కరించిన ఎమ్మెల్యే శ్రీ గిడ్డి సత్యనారాయణ గారు



పి. గన్నవరం (తెలుగు రాష్ట్రం విలేఖరి )

పి.గన్నవరం : పి. గన్నవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా నియమితులైన శ్రీ మోకా ఆనంద్ సాగర్ ని పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గిడ్డి సత్యనారాయణ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో టీడీపీ ఇంచార్జిగా పార్టీ బాధ్యతలు అప్పగించాలని కోరుకుంటున్న నేపథ్యంలో శ్రీ మోకా ఆనంద్ సాగర్ గారిని టీడీపీ ఇన్‌చార్జిగా నియమించడం సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు శ్రీ నారా లోకేష్ ఆశీస్సులతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు అందరం సమన్వయంతో కలిసి పనిచేస్తామని, ఎలాంటి విభేదాలు లేదా సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం టీడీపీ--జనసేన--బీజేపీ కూటమి నాయకులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియంబడిన జి. శివ శంకర్ రెడ్డి కి ఘనంగా సన్మానం

తెలుగు రాష్ట్రం ప్రతినిధి కడప సెప్టెంబర్ 29:-

కడప నగరం ఎర్రముక్కపల్లి సర్కిల్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించిన జి.శివ శంకర్ రెడ్డి ఆఫీసులో ఆయనను మిత్రులు శ్రేయోభిలాషులు ఘనంగా శాలువాలు పూలమాలతో సన్మానించారు. ప్రజలు శ్రేయస్సే పరమావధిగా అందరికీ న్యాయం దిశగా ప్రజలకు సేవలు అందించే ఉద్దేశంతో తనకు ఈ అవకాశం కల్పించిన నాయకులు టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, టిడిపి ఎమ్మెల్యే మాధవి రెడ్డిరెడ్డికి ఆయన కృతజ్ఞతలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ యూనియన్ నాయకులు నాగముని,అడ్వకేట్ రామాంజనేయులు, బి. ఓబులేసు ఇంకా కొంతమంది లాయర్లు అభిమానులు అయిన షేక్ నూర్ భాషా, మొఘల్ అస్లాం, మొగల్ మున్నా కే,ముస్తఫా, కే జాబీద్, శ్రేయోభిలాషులు,మిత్రులు అందరూ ఆయనను కేక్ కట్ చేసి పూలమాలతో ఘనంగా సత్కరించారు.

# జర్నలిజాన్ని పక్కనపెట్టి.. ఇన్‌ఫ్లుయెన్సర్లకు పెద్దపీటా?

## - ప్రభుత్వ తీరును ప్రశ్నించిన మేడా శ్రీనివాస్ డిమాండ్- విలేకరుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి- జర్నలిస్టులపై అక్రమ కేసులు ఆపాలి- జర్నలిస్టుల సంక్షేమమే జే.డి.ఆర్.ఎఫ్ ప్రధాన లక్ష్యం



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 29: (తెలుగు రాష్ట్రం ప్రతినిధి)

సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను ప్రోత్సహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ఎంపానెల్‌మెంట్ పాలసీని రద్దు చేయాలని జే.డి.ఆర్.ఎఫ్ (జర్నలిస్ట్ డెమొక్రటిక్ రైట్స్ ఫోరం) జాతీయ ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అక్షరాన్ని నమ్ముకుని జీవిస్తున్న జర్నలిస్టులను విస్మరించి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ప్రాధాన్యత ఇవ్వడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జర్నలిస్టుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా భావించే జర్నలిజాన్ని బలహీనపరిచే విధానాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని మేడా శ్రీనివాస్ అన్నారు. గతంలో రాజులను కీర్తిస్తూ బట్రాజులు వ్యవహరించిన విధానాన్ని ప్రస్తావిస్తూ, ప్రస్తుతం ప్రభుత్వాన్ని కీర్తించే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను ప్రోత్సహించే విధానం కూడా అదే తరహాలో ఉందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం వెంటనే ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వాన్ని ప్రశంసించే వారికి గౌరవ వేతనాలు, ఇతర ప్రోత్సాహకాలు అందిస్తూ, వృత్తిపరంగా జర్నలిజం చేస్తున్న వారిని నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలిరాష్ట్రంలోని జర్నలిస్టుల స్థితిగతులపై సమగ్ర సర్వే నిర్వహించి, వారి సంక్షేమం కోసం కేంద్ర నిధులతో, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రత్యేక జర్నలిస్టుల సంక్షేమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని మేడా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నిజమైన జర్నలిస్టులు, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులపై అక్రమ కేసులు ఆపాలి జర్నలిస్టులు తమ వృత్తిలో భాగంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న సమయంలో వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల హక్కులు, వృత్తి స్వేచ్ఛను పరిరక్షించేందుకు జే.డి.ఆర్.ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. నెల్లూరు, ఒంగోలు, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో జర్నలిస్టులపై కేసులు నమోదైన సందర్భాల్లో జే.డి.ఆర్.ఎఫ్ వారి తరఫున నిలబడి పోరాడిందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తి స్వేచ్ఛ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని మేడా శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జే.డి.ఆర్.ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు మారంపూడి సోమరాజు, జిల్లా అధ్యక్షులు గాదె గిరీష్ కుమార్ గుప్త, కార్యదర్శి సింగంశెట్టి సూర్య రాఘవేంద్ర, ట్రెజరర్ పిచ్చుక మహేష్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం సెప్టెంబర్ 29 (తెలుగు రాష్ట్రం విలేకరి)

శెట్టూరు మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహంలో 8వ తరగతి చదివే కళ్యాణదుర్గం మండలం మల్లిపల్లి గ్రామానికి చెందిన హర్షవర్ధన్ హాస్టల్ బయట బహిర్భూమికి వెళ్లి అక్కడ శితిలావస్థలో ఉన్న గోడ కూలి చనిపోగా అదే రోజుల కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆసుపత్రిలో చిన్నారి మృతదేహన్ని పరిశీలించి అక్కడే తల్లిదండ్రులు ప్రభాకర్, హేమావతి లకు 50,000 రూపాయలు అందజేశారు. మంగళవారం మల్లిపల్లి గ్రామానికి రాయలసీమ విజయాభవ కార్యక్రమానికి విచ్చేసి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి మరో 1,00,000 రూపాయలు ఆర్థిక సహాయం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అందజేశారు. ఉద్యోగానికి సంబంధించి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు..



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ గా పెంటపాటి శ్రీనివాస్

## -వైస్ చైర్మన్ గా శ్రీమతి యడ్ల సాయి కుమారి



మొగల్తూరు సెప్టెంబర్29 (తెలుగు రాష్ట్రం):

పశ్చిమగోదావరి జిల్లామొగల్తూరు మండలంలోని కేపీపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ ఎం సి) ఎన్నికలు పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీమతి పితాని ఇందిర అధ్యక్షతన ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి. ఎన్నికల అనంతరం నూతన ఎస్ఎంసి కమిటీకి చైర్మన్‌గా పెంటపాటి శ్రీనివాసు, వైస్ చైర్‌పర్సన్‌గా శ్రీమతి యడ్ల సాయి కుమారి ఎన్నికయ్యారు. ఎస్ఎంసి సభ్యులుపాలపర్తి సంధ్య ,ముల్లంపర్తి దుర్గారావు,బాలం ఆదిలక్ష్మి ,మాదిరెడ్డి నాగరాజు ,బాలంముత్యాలఅరుణ,పోతాబత్తుల దుర్గ ,మట్టపర్తి నాగలక్ష్మి ,మల్లుల లావణ్య ,బొక్కా సత్యనారాయణ బొబ్బిలి విజయ కుమారి ,తాడి భాను ,గూడూరి నాగరాజు,ఎనుముల సూర్య నాగసత్యనారాయణ ,పాఠశాల పూర్వ విద్యార్థి ప్రతినిధిగా గుండాబత్తుల జానకి దుర్గ ప్రసాద్ (బాబి) నియమించారు. ఎన్నికల పర్యవేక్షకులుగా పిప్పళ్ళ జితేంద్ర కుమారి, పంపన నాగరాజు, చింతపల్లి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ఎస్ ఎం సి సభ్యులు పాఠశాల విద్యాభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, మౌలిక వసతుల మెరుగుదల, తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమన్వయం కోసం సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి పితాని ఇందిర, మరియు గ్రామ పెద్దలు, ప్రజలు, పిల్లలు తల్లిదండ్రులు నూతన ఎస్ ఎం సి చైర్మన్, వైస్ చైర్‌పర్సన్ మరియు సభ్యులకు అభినందనలు తెలియజేశారు.



తెలుగురాష్ట్రం దినపత్రిక
పోలవరం, పాడేరు, రాయలసీమ ఉభయ గోదావరి జిల్లాలు
https://epaper.teluguraastram.com
అమలాపురం
ఆగస్టు 30
బుధవారం 2026


# ఘనంగా గజ్జల సాయి జన్మదిన వేడుకలు



తెలుగు రాష్ట్రం ప్రతినిధి కడప సెప్టెంబర్ 29 :- కడప నగరం మాసాపేటకు చెందిన జనసేన నాయకులు గజ్జల సాయి జన్మదిన వేడుకలు మిత్రులు శ్రేయోభిలాషులు అభిమానుల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ టిడిపి ఇన్చార్జ్ సి శంకర్ టిఎన్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ జి రాజా కే లోకేష్ బాబు రంజిత్ కన్నా డేంజర్ చిట్టి వంశీ తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా పుట్టినరోజు సందర్భంగా ఆంజనేయ స్వామి గుడిలో విశేష పూజలు జరిగాయి ఆయన మరిన్ని పై స్థాయికి చేరాలని అభిమానులు కోరారు.

# శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో. మల్లంపేటలో మహా అన్న దానం



రౌతులపూడి సెప్టెంబర్29:( తెలుగు రాష్ట్రం విలేఖరి ) రౌతులపూడి మండలం మల్లంపేట గ్రామంలో వినాయక చవితి సందర్భంగా గ్రామస్తులు మహా అన్న దానం నిర్వహించారు. శ్రీ సిద్ధి వినాయక యూత్ మల్లంపేట గ్రామస్తులే కాక పరిసర గ్రామాల ప్రజలు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లంపేటలో నెలకొల్పిన వినాయకుని పలువురు రాజకీయ నాయకులు పెద్దలు దర్శించారు. పైల సాంబశివరావు. ఇటమ్ శెట్టి భాస్కర్ బాబు జెడ్పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి, ఎంపీటీసీ రాయి ప్రసాద్ మరియు కొంతమంది నేతలు ఈ సందర్భంగా గణేశుని దర్శించి పూజలు నిర్వహించారు. శ్రీరామ్ రెడ్డి శ్రీను, రాయపరెడ్డి కన్నబాబు, బంగారు స్వామి నాయుడు మరియు యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# జగ్గయ్యపేట పారిశుద్ధ్య నిర్వహణకు మరింత బలం.. 10 ఈ-ఆటోలు ప్రారంభం

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 29 (తెలుగురాష్ట్రం విలేకరి):



జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ ద్వారా అందించిన 10 ఎలక్ట్రికల్ ఈ-ఆటోలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు రామలక్ష్మి, గొట్టే నాగరాజు, గింజుపల్లి వెంకట్రావు తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ పారిశుద్ధ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ-ఆటోలను వినియోగించనున్నట్లు తెలిపారు. తడి, పొడి, ఎలక్ట్రానిక్, ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించేలా వాహనాల్లో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ ఈ-ఆటోల ద్వారా ఇంటింటి చెత్త సేకరణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, ప్రజలు తమ ఇళ్ల వద్దనే చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ పి.వి.వి.డి. ప్రసాద్ మాట్లాడుతూ ఈ-ఆటోలను అవసరమైన వార్డులకు కేటాయించి డోర్ టు డోర్ చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ-ఆటోలను అందించిన స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ అక్బర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, శానిటరీ సెక్రటరీలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పోషణ మహోత్సవాలు

## -ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్, అధికారిణి శ్రీమతి వి . మల్లిక

కూనవరం సెప్టెంబర్ 29 ( తెలుగు రాష్ట్రం విలేఖరి )






పోలవరం జిల్లా, కూనవరం మండలం ఐ సి డి ఎస్ ప్రాజెక్టు అధికారిణి శ్రీమతి మల్లిక ఆధ్వర్యంలో "9 వ జాతీయ పోషణ మాసం-2026 "మరియు "అంగన్వాడీ ఉత్సవ్ " కార్యక్రమం లు జరుగుచున్నవి. ఈ కార్యక్రమం లో భాగంగా ఈరోజు 29 సెప్టెంబర న కూనవరం మండలం టేకులబోర్ -2 అంగన్వాడీ కేంద్రం లలో అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో సీడీపీఓ వి . మల్లిక .పిల్లలు -ఆరోగ్యం పోషణ సమగ్రాభివృద్ధి కేంద్రం ప్రభుత్వం పథకాలు పి ఎం ఎం వి వై , మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి, సాక్షం అంగన్వాడీ ల అదునీకరణ పోషణ 2.0, కమ్యూనిటీ బస్సాద్ ఈవెంట్స్ మొదలగు అంశాల గురించి అవగాహన కల్పించినారు.గర్భిణీ స్త్రీ లకు సీమంతం నిర్వహించినారు. ఈ కార్యక్రమం కు సెక్టార్ సూపర్ వైజర్ ఎ . నయోమి రాణి, తల్లులు, కిశోరి బాలికలు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు యూత్ కమిటీ సభ్యులు సెక్టార్ లోని అంగన్వాడీ కార్యకర్తలు హాజరు అయినారు.అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. మొదలగున్నవారు పాల్గొన్నారు.

# సొసైటీ కార్యాలయంలో రైతులకు మహాజన సభ

## -పాల్గొన్న చైర్మన్ నిప్పులేటి తారక రామారావు

మొగల్తూరు, సెప్టెంబర్ 29 (తెలుగు రాష్ట్రం):




మండల కేంద్రమైన మొగల్తూరు సొసైటీ కార్యాలయం నందు సంఘ ఛైర్పర్సన్ నిప్పులేటి తారక రామారావు అధ్యక్షతన మహాజనసభ సమావేశ నిర్వహించారు. సంఘ సీఈవో చింతపల్లి శ్రీనివాస్ సంఘములో జరిగిన అభివృద్ధి ప్రగతి అంశాలపై సభ్యులు సమక్షంలో చదివి వినిపించారు. రైతు నేస్తం ద్వారా దరఖాస్తు చేసుకున్న మేడిచర్ల రాజు రుణ దరఖాస్తును మూడు నెలల పైబడి ఎందుకు పెండింగులో పెట్టారని సంఘ సభ్యుడు డాక్టర్ మెండే రాజేష్ కుమార్ సంబంధిత చైర్ పర్సన్ నిప్పులేటి తారక రామారావును మరియు కార్యాలయ శ్రీనివాస్ ని నిలదీయగా చైర్మన్ రామారావు కల్పించుకుని మేడిచర్ల రాజు రైతు నేస్తం పథకంలో దరఖాస్తు చేసుకున్న దానిపై వర్తమాన వారి కుటుంబ సభ్యుల ద్వారా కోర్టు నోటీసు తమ కార్యాలయమునకు అందినదని, వారం పది రోజులు గడువులో ఆ సమస్యపై తగిన పరిష్కార మార్గం చూపేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని వివరణ ఇచ్చారు. తాము అధికారుల్లోనికి వచ్చిన తరువాత నాలుగు కోట్లు అప్పు ఉండగా వానిలో ప్రస్తుతం కోటి రూపాయలు తమ పాలకవర్గం సభ్యుల సహకారంతో రికవరీ చేయ గలిగామని సొసైటీ చైర్మన్ రామారావు గుర్తు చేశారు. సహకార సంఘం ప్రారంభంలో 50 కోట్లు టర్న్ అవర్ వ్యాపారం ఉండేదని, ప్రస్తుతం 13 కోట్లు దిగిపోయిందని ఆయన గుర్తు చేశారు. సంఘ అభివృద్ధికి సంఘ సభ్యులు పెద్దలు పాలకవర్గ డైరెక్టర్లు సంపూర్ణ సహకారం అందించినట్లయితే సహకార సంఘాన్ని ప్రగతి పదం వైపు తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన అభిప్రాయం చేశారు. సంఘ సభ్యుడు వాటాల కృష్ణమూర్తి మాట్లాడుతూ సభ్యులకు సంక్రాంతి కానుక మరియు డివిడెంట్ ఫండ్ పాలకవర్గ సభ్యులు చొరవ తీసుకొని అందించాలని సూచించారు. సంఘ పరిధిలో నిర్వహించే జమా ఖర్చులు మరియు అంచనా బడ్జెట్ ను సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో మొగల్తూరు సొసైటీ సంఘ డైరెక్టర్లు మైలబత్తుల రాంబాబు, కౌరు నాగేశ్వరరావు, కొప్పూరు నీటి సంఘం అధ్యక్షుడు కత్తుల శ్రీనివాసు, మాజీ కో ఆప్షన్ సభ్యులు పంపన భగవాన్ కుమార్, కొల్లాటి మూలస్వామి, మొగల్తూరు మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ముక్కు పుల్లయ్య నాయుడు, పులపర్తి రమేషు, గరగా పెద్దిరాజు,లక్కు బాలాజీ, బొణం నరసింహారావు, దేశంశెట్టి శ్రీనివాస్, సంఘ పరిధిలో రైతులు సంఘ సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాకమిటి చైర్మన్ గా సోడె ముత్తయ్య ఏకగ్రీవం

## -నాడు ఆదివాసి ఉద్యమాల కోసం పోరాటం





కూనవరం,సెప్టెంబర్ 29 ( తెలుగు రాష్ట్రం విలేఖరి) పోలవరం జిల్లా కూనవరం మండలం లోని కోతులగుట్ట ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాలలో ఉపాధ్యాయురాలు డి ప్రణతి అధ్యక్షతన పాఠశాల విద్యాకమిటి ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో సోడే ముత్తయ్యను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా విద్యార్థుల తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం విద్యాకమిటి చైర్మెన్ గా ఎన్నికయిన ముత్తయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులు తలెత్తుతున్న సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా నిలబడతానని ప్రతి సమస్యకు తనకు చేతనైనంత వరకు పరిష్కార దిశగా పనిచేస్తానన్నారు.ప్రిన్సిపాల్ విరాధిక పద్మశ్రీ మాట్లాడుతూ ఎన్నుకోబడిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు స్కూల్ అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా 12 మంది సభ్యులతో స్కూల్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.పాఠశాల యాజమాన్య నూతన కమిటీ వివరాలు సభ్యులు మరియు ఎస్ ఎం సి చైర్మన్ సోడె ముత్తయ్య వైస్ చైర్మన్ జై శ్రీలక్ష్మి 12 మంది ఎస్ఎంసి కమిటీ సభ్యులుగా కే సత్యనారాయణ, ఎస్ శోభారాణి, సిహెచ్ వీరస్వామి, ఎస్.రమాదేవి, కే మునేశ్వరరావు, ఎస్ రామయ్య, పి. లక్ష్మీ ప్రసన్న,కే. బ్రహ్మయ్య, పి.రాజులు, కే సత్యం సభ్యులుగాఎన్నికైనారు. ఈ యాజమాన్యం కమిటీ కి హాజరైన తల్లిదండ్రులు 482 మంది ఎస్ఎంసి సమావేశానికి హాజరయ్యారు. ఉపాధ్యాయురాలు 14 మంది, అవుట్ ఫోర్స్ ఇన్ టీచర్స్ ఐదుగురు ఈ సమావేశానికి పాల్గొన్నారు.



# రైతన్నల మోముల్లో సంక్షేమాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

## -కిషాన్ మేళాలతో రైతులకు అధిక ప్రయోజనాలు-ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి





అడ్డతీగల, సెప్టెంబర్ 29 ( తెలుగు రాష్ట్రం విలేఖరి ): మన దేశానికి రైతే వెన్ను ముకని, రైతన్నలు పొలంలో చెమట చిందిస్తేనే ప్రతి ఇంట్లో అన్నం పుడుతుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. అడ్డతీగల మండలం కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి కళ్యాణ మండపంలో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారి ఎస్ జె వి రామ్మోహనరావు అధ్యక్షతన కిషాన్ మేళా-2026 సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమం అంటే కేవలం రైతు కుటుంబం సంక్షేమం కాదని అది సమాజం, రాష్ట్రం,దేశం సంక్షేమంగా భావించాల న్నారు. రైతు అభివృద్ధి చెందాలంటే వ్యవసాయం కూడా ఆధునికంగా మారాలన్నారు. వ్యవసాయ ఆధునీకరణ, సాంకేతికను రైతన్నలు అందిపుచ్చు కోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందించే అన్నదాత సుఖీభవ, పి ఎం కిషన్ పథకం ద్వారా వేలాది మంది రైతులకు సుమారు 28 కోట్ల రూపాయలు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రస్తుత తరుణంలో వ్యవసాయంలో సాంకేతికత ఎంతో కీలకంగా మారిందన్నారు. నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నీరు ఉంటేనే వ్యవసాయం ఉంటుందన్నారు. వర్షపు నీటిని సంరక్షించడం, సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను ఉపయోగించడం ద్వారా తక్కువ నీటితో ఎక్కువ దిగుబడిని సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా అందించే పలురకాల రాయితీలపై గణాంకాలతో సహా క్షుణ్ణంగా వివరించారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణపై దృష్టి పెట్టాలన్నారు. చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, ఉద్యాన పంటలు, వాణిజ్య పంటలు, విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా అదనపు ఆదాయాన్ని పొందే అవకాశాలను క్షుణ్ణంగా వివరించారు.రైతులు పండించిన పంటకు సరైన ధర రావడం కూడా అంతే ముఖ్యమన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, మార్కెటింగ్ వ్యవస్థలు, నిల్వ సదుపాయాలు, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలను రైతులు ఉపయోగించు కోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావం, వరదలు, తెగుళ్ల వంటి కారణాలతో రైతులు నష్టపోయే పరిస్థితులు ఉన్నందున ప్రతీ రైతూ పంటల భీమాపై పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలన్నారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, పంటల బీమా, ప్రభుత్వ సహాయం, వ్యవసాయ శాఖ అందించే సేవలను రైతులు సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఉద్యాన వన, వ్యవసాయశాఖ, పశు సంవర్ధకశాఖ, డ్రిప్ ఇరిగేషన్, ప్రకృతి వ్యవ సాయం శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించిన ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం నవీనకాలంలో రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులు పాటించాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచుకోవాల న్నారు. సేంద్రియ పంటలకు మార్కెట్లో విపరీతమైన గిరాకీ ఉందన్నారు. తద్వారా రైతులకు అధిక ఆర్థికాభి వృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దీనిని ముఖ్యంగా యువత ఒక చిన్నపాటి పరిశ్రమలుగా మార్చుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుంటూ వ్యవసాయాన్ని ఒక మంచి వ్యాపార వనరుగా మార్చు కోవాలన్నారు. వ్యవసాయంతో పాటు పశు పోషణ, ఉద్యానవనం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి అనుబంధ రంగాలపై మరియు మత్స్య సంపదపై కూడా దృష్టి పెట్టాలన్నారు. రైతులకు బ్యాంకుల ద్వారా అందించే రాయితీ రుణాలపై చైతన్యం చేశారు. సోలార్ పెన్సింగ్ కోసం కూడా ప్రవేశపెట్టే రాయితీలపై వివరించారు. బ్యాంక్, సొసైటీల ద్వారా కూడా రైతులకు రుణాలు సకాలంలో అందేలా కృషి చేస్తామని భరోసా కల్పించారు. రైతులు రిజిస్ట్రేషన్ పై రైతులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా అందే ప్రతీ రాయితీలు పొందాలంటే రిజిస్ట్రేషన్ ముఖ్యమన్నారు. దీనిపై అధికార యంత్రాంగం రైతులను చైతన్యం చేయాలన్నారు. అధికార యంత్రాంగం సక్రమంగా పనిచేయక పోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. కాబట్టి యంత్రాంగం రైతుల బాగోగుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పనిచేయాలన్నారు. రైతులు కూడా ఏదైనా సహాయం కావాలంటే ముందుగా గ్రామస్థాయిలో ఉండే సిబ్బందితో సంప్రదించి తద్వారా పరిష్కారం కాకపోతే ఉన్నతాధికారుల దృష్టిలో పెట్టాలన్నారు. అక్కడ కూడా పరిష్కారం కాకపోతే నేరుగా తన దృష్టిలో పెడితే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. రైతుల కోసం పలు రకాల పంటల పై చైతన్యం అవగాహన కోసం వ్యవ సాయ శాఖ అధికారులే రైతులను ఆయా కేంద్రాలకు తరలించి మంచి అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రవేత్తల పరిశోధనలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా గత సంవత్సరంలో సాధించిన పరిశోధనలపై క్షుణ్ణంగా వివరించారు. ఆయా కేంద్రం ద్వారా సాధించిన పరిశీలన ఫలితాలపై అవగాహన కల్పించారు, ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల రీత్యా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. అలాగే రైతన్నల అడిగిన పలు సందేహాలకు సలహాలు, సూచనలు అందించారు. అలాగే పలు శాఖలకు చెందిన ప్రతినిధులు కార్యక్రమాన్ని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అందించే రాయితీలపై వివరించి రైతులు సద్వినియోగ పరచుకోవాలని కోరారు. శాస్త్ర వేత్తలు సైతం గిరిజన ప్రాంతంలో ఆయా ప్రాంతాలను బట్టి అక్కడ అవసరమైన సాగులపై దృష్టి సారించాలని కోరారు. ఆయా పంటల సాగుకు రైతులను ప్రోత్సాహం అందించాలని కోరారు. రైతులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కిసాన్ మేళా -2026 సదస్సులో జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన రైతులను ఆమె సన్మానించారు. రైతులకు పలు రకాల విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ లోతా లక్ష్మణరావు, మండల పార్టీ అధ్యక్షులు జర్తా వెంకట రమణ రెడ్డి, పల్లాల వెంకటరెడ్డి, రాష్ట్ర రైతు విభాగం ప్రతినిధి కనిగిరి రాంబాబు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి, సొసైటీ అధ్యక్షులు బి హరిబాబు, పాము అర్జున్, ముప్పన కేశవ్, మాజీ ఎంపీపీలు గొర్లె శ్రీకాంత్, తీగల ప్రభ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ జె వి రామ్మోహన రావు, అడ్డతీగల వ్యవసాయశాఖ ఏ డి ఏ సావిత్రి, ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి రాబిన్ సుదర్శన్, ఆత్మ పీడీ కంభం రాబర్ట్ పాల్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు గోవర్ధన్ రావు, శ్రీనివాస్ , జిల్లా ఉద్యానశాఖ అధికారి , జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవి, నరేంద్ర కుమార్, డ్రిప్ ఇరిగేషన్ ప్రతినిధి డిఎం ఐ ఓ దేవదానం , జి.సత్తిబాబు రంప చోడవరం డివిజన్ గల వ్యవసాయ అధికారులు శ్రీనివాస్, శాస్త్రవేత్త ఉషకుమారి, మమత, వ్యవసాయ అధికారులు కింటుకూరి లక్ష్మణరావు, బ్యాంక్ విభాగం మేనేజర్ ప్రదీప్, జనసేన మండల నాయకులు జయరాం, అరకు పార్లమెంట్ మహిళ విభాగం నాయకులు యెర్రంశెట్టి రత్నకుమారి, క్లస్టర్ ఇంచార్జి యేసుబాబు, ఎడ్ల శ్రీనివాస్, అడారి నాగబాబు, మాజీ ఎంపీటీసీ ఆదిలక్ష్మి, బుల్లియమ్మ, తెదేపా నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



తెలుగురాష్ట్రం
దినపత్రిక

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

## -మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు



**అంబాజీపేట, సెప్టెంబర్ 29 (తెలుగు రాష్ట్రం విలేఖరి):**

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అంబాజీపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు (ఢిల్లీ) అన్నారు. మంగళవారం ఆయన అధ్యక్షతన మార్కెట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. మార్కెట్ కమిటీ పరిధిలోని అంతర్గత రహదారుల నిర్మాణానికి చర్యలు చేపడతామని వెంకటేశ్వరరావు తెలిపారు. రైతులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఈసమావేశంలో అంబటి గంగాభవాని, మట్టపర్తి సోమేశ్వరరావు, దుర్గా శ్రీనివాసరావు, కుడుపూడి సత్యవేణి, అడబాల సూర్యవతి, పోసూరు పోచమ్మ, సలాది ప్రసాద్, గంధం వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఐ. రమేష్, యూడీసీ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్మార్ట్ ఇండియా హ్యాకథాన్




**మచిలీపట్నం:సెప్టెంబర్ 28(తెలుగు రాష్ట్రం ప్రతినిధి)**

విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్ ఐ హెచ్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన మొత్తం 60 మంది విద్యార్థులు 10 బృందాలుగా ఏర్పడి వివిధ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను రూపొందించారు. విద్యార్థులు తమ ఆలోచనలు, ప్రాజెక్టులు, నమూనాలను న్యాయనిర్ణేతల ముందు ప్రదర్శించి, వాటి ఉపయోగకరత, సాంకేతికత, సృజనాత్మకత తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బి ఈ ఎల్), మచిలీపట్నం డిప్యూటీ మేనేజర్ శ్రీ తాడిపర్తి వినోద్ కుమార్, బి ఎస్ ఎన్ ఎల్ మచిలీపట్నం జూనియర్ ఇంజనీర్ శ్రీమతి యోగేత, ఏపీ ఈ ఎక్స్ న్యూట్రల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో శ్రీ ప్రసాద్ కునపరెడ్డి వ్యవహరించారు. విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి వారి ప్రతిభను అభినందిస్తూ విలువైన సూచనలు, మార్గదర్శకాలను అందించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా టీ రవి కుమార్ , వైస్ ప్రిన్సిపాల్ డా. బి నాగజ్యోతి మరియు వివిధ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ల పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం న్యాయనిర్ణేతలను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థుల సహకారంతో వై జె మ్ ఆర్ డి ఎం ఎస్ ఎం సి ఈ లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.

# నీటితిప్ప జిల్లా పరిషత్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా-జానపాముల ఆంజనేయులు




**మొగల్తూరు సెప్టెంబర్ 29 (తెలుగు రాష్ట్రం):**

మొగల్తూరు మండలం నీటితిప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మంగళవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి కన్వీనర్ అంగర వెంకట మురలీధర్ తెలిపారు. చైర్మన్ గా జనపాముల ఆంజనేయులు వైస్ చైర్మన్ బొక్క లక్ష్మీ కుమారి , సభ్యులుగా సుందర కనకదుర్గ, కొట్టు నాగ ముత్యవేణి, సిద్దిరెడ్డి నాగేశ్వరరావు, దిగమర్తి సూరిబాబు, బాలం బండయ్య, బొక్క కనకదుర్గ, చిన్నం సురేష్, గుబ్బల వెంకన్న, దొంగ దుర్గ, బొక్క నాగరాజు, పాటీ లక్ష్మి, దాసరి రామాంజనేయులు, తెల్లాకుల గంగాభవాని, ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారని ఆయన తెలిపారు. చైర్మన్ జనపాముల ఆంజనేయులు మాట్లాడుతూ హై స్కూల్ అభివృద్ధికి ఓటమి ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మాజీ ఎమ్మెల్యేలు బండారు మాధవ నాయుడు, కొత్తపల్లి సుబ్బారాయుడు సహకారంతో పాఠశాల అభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న పాఠశాల తల్లిదండ్రులకు కమిటీ సభ్యులకు పాఠశాల పరిధిలో పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఎస్ఎంసి సంఘ చైర్మన్ ఆంజనేయులకు జనపాముల సుబ్బారావు మాజీ ఏఎంసి చైర్మన్ పోతునీడి బాలాజీ, బొక్క నాగరాజు మరియు పెద్దలు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఏకగ్రీవంగా విద్యాకమిటి ఎన్నికలు

**మొగల్తూరు, సెప్టెంబర్ 29(తెలుగు రాష్ట్రం):**



మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పాఠశాల కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా పూర్తి చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్నికల కన్వీనర్ నిమ్మల రామకృష్ణ తెలిపారు. చైర్మన్ గా పొన్నమండ ఓంకార్, వైస్ చైర్మన్ గా గుడియాల ఏసువాణి, సభ్యులుగా పలమూరి రసీనా, నూకల చిన్నరాజు, పాలపర్తి దాసు, ఆకన గోపికృష్ణ, కౌరు లావణ్య, రేవు బంధమ్మ, తిరుమనీ వరలక్ష్మి, నాగిడి శేషగిరి, మోకా మావుళ్ళమ్మ, బొడ్డు మణి దుర్గ, ఈవల నాగలక్ష్మి, టీ పార్వతి, బొమ్మిడి రామాంజనేయులు తదితరులు ఉన్నారని ఆయన తెలిపారు. నూతన ఎస్ఎంసి కమిటీ సభ్యులకే ప్రమాణస్వీకారం నిర్వహించి అనంతరం తొలి సమావేశాన్ని పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

# ఏకగ్రీవంగా పాఠశాల విద్యాకమిటి ఎన్నికలు



**పెద్దాపురం, సెప్టెంబర్ 29 ( తెలుగు రాష్ట్రం ప్రతినిధి)**

మండల పరిధిలోని పులిమేరు గ్రామంలో ఎంపియుపీ మోడ్రన్ ప్రైమరీ పాఠశాల నందు జరిగిన విద్యా కమిటీ ఎలక్షన్ లో భాగంగా జనసేన నాయకులు డిసిసి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు తో సమక్షంలో ఏకగ్రీవంగా చైర్మన్ గా సుంకర అరుణ వైస్ చైర్మన్ అయితే నాగు ఎన్నికయ్యారు. మరియు జనసేన గ్రామ నాయకులు వంగలపూడి దుర్గాజి, మాగాపు చిన్న, దొడ్డిపడ్డి బుజ్జి సుంకర గంగా చక్ర ,సుంకర అప్పన్న ,దాడి దొర, రాచకొండవెంకటేష్ ,గడ్డం రాజు వారి సమక్షంలో ఎలక్షన్ అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు.

# శ్రీ ప్రకాష్ లో రోటరాక్టు క్లబ్స్ ఆఫ్ యంగ్ లీడర్స్ మరియు సబల నూతన కార్యవర్గ బాధ్యతలు స్వీకరణ



**పాయకరావుపేట, తెలుగు రాష్ట్రం ప్రతినిధి,సెప్టెంబరు 29 :**

శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల నందు రోటరాక్టు క్లబ్స్ ఆఫ్ యంగ్ లీడర్స్ అండ్ సబల నూతన కార్య వర్గం మంగళవారం పదవీ బాధ్యత స్వీకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. అధ్యక్షులుగా రోటరాక్టర్ జి సిద్ధూ, రోటరాక్టర్ కె వసు దీపిక, కార్యదర్శులుగా ఎమ్ కృతిక, కె ప్రశాంత్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ క్లబ్, తుని అధ్యక్షులు రోటేరియన్ బి జగదీష్, కార్యదర్శి రోటేరియన్ సిహెచ్ మంగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ... యువత సేవా కార్యక్రమాలలో మమేకమవ్వాలనే ఈ రోటరాక్టు క్లబ్బులను ప్రోత్సహిస్తున్నామని, గత సంవత్సరం శ్రీ ప్రకాష్ రోటరాక్టు క్లబ్ ద్వారా పోలియో నిర్మూలన కోసం లక్ష రూపాయలు విరాళమివ్వడం ఈ రోటరాక్టు సభ్యుల సేవానిరతికి ప్రతిబింబమని తెలిపారు. శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ... తమ విద్యార్థులు రోటరాక్టు క్లబ్ ద్వారా సమాజానికి అవసరమైన సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, విద్యార్థులు నిస్వార్థమైన సేవ చేయాలని, అందుకు రోటరాక్టు ఒక మార్గంగా ఎంచుకోవడం ద్వారా గొప్ప తృప్తి పొందుతారని, సభ్యులు ఈ క్లబ్ ద్వారా సేవలు చేస్తూ తమలో నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుని రోటరీ క్లబ్ సభ్యులు, రొటరాక్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అరట్లకోట ఎంపిపి స్కూల్లో ఏకగ్రీవంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు



**పాయకరావుపేట, తెలుగు రాష్ట్రం ప్రతినిధి,సెప్టెంబరు 29 :**

మండలంలోని అరట్లకోట ఎంపిపి స్కూల్లో మంగళవారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. స్కూల్ కమిటీ ఛైర్మన్ గా బొండాడ సీత, వైస్ ఛైర్మన్ గా బొడ్డపాటి మధుబాబు, కమిటీ సభ్యులుగా మలకా ఆశాజ్యోతి, సీకోలు బేబీ రాణి, నెలపర్తి సుకన్య, నెలపర్తి చిన్నారి, మారెళ్ళ భవానీ, సాకా తేజశ్రీ, సాకా రత్నమాల, చిట్టిమూరి దుర్గ, మలకా సత్యనారాయణమ్మ, పులగపూరి దేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కమిటీ సభ్యులుగా ఎన్నికైన నూతన కమిటీని తెలుగుదేశం పార్టీ అరట్లకోట గ్రామ శాఖ అధ్యక్షులు కట్టా శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు కుందూరు కుమార్, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల గణేష్, బిజెపి నాయకులు వేముల వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బద్దా నాగలక్ష్మి, ఉపాధ్యాయులు అనుకుల కామేశ్వరి, డి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా విద్యాకమిటి కమిటీ ఎన్నికలు

## -ప్రధానోపాధ్యాయుడు రామరాజు



**మొగల్తూరు సెప్టెంబర్ 29(తెలుగు రాష్ట్రం):**

మొగల్తూరు మండల పరిధిలోని ముత్యాలపల్లి గ్రామంలో శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ నూతన పాలకవర్గం ఎన్నికలు పూర్తి చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి కమిటీ కన్వీనర్ పెనుమత్స రామరాజు మంగళవారం వ ఒక ప్రకటనలో తెలిపారు. చైర్మన్ గా వాటాల బండిరాజు, వైస్ చైర్మన్ గా సాధనాల నాగలక్ష్మి, సంఘ సభ్యులుగా తిరుమనీ సావిత్రి, కొప్పనాతి మంగాదేవి, కొల్లాటి లలిత, బాలం యేసు బాబు, బెండమూరి లంక నాగరాజు, పాత బత్తుల పార్వతి, సోలా మరియమ్మ, తిరుమల శెట్టి కనకదుర్గ, కొల్లాటి కిరణ్ రాజు, పెద్ద సింగ్ నాగరాజు, బొక్క నాగరాజు, బుధసాముల శ్రీను, అడ్డాల వివి ముత్యాలరావు, కొల్లాటి ఏసు పాదం, ముత్యాల దుర్గాదేవి, ఇరుసుమండ కనకదుర్గ, మల్లెపూడి మహాలక్ష్మి తదితరులు ఉన్నట్లు ఆయన తెలిపారు. సంఘ సభ్యులతో ప్రమాణస్వీకారం మరియు తొలి సమావేశం పూర్తి చేసినట్లు రామరాజు తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాల పరిధిలో తల్లిదండ్రులు పెద్దలు గ్రామస్తులు ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికీ ఇల్లు మంజూరు: ఎమ్మెల్యే సురేంద్రబాబు

## -సొంత స్థలం ఉన్న 80 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీలి- స్థలం లేని నిరుపేదలకు 2 సెంట్ల చొప్పున కేటాయింపులి



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 29 తెలుగు రాష్ట్రం విలేఖరి.**

కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికీ పక్కా ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ప్రజావేదిక ప్రాంగణంలో హౌసింగ్ శాఖ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి సొంత స్థలం కలిగిన 80 మంది లబ్ధిదారులకు ఆయన ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వ హయాంలో సెంటు స్థలంలో ఇళ్లు మంజూరు చేసి, కాంట్రాక్టర్ల అవినీతి కారణంగా పనులను మధ్యలోనే వదిలేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 2.50 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే నిధులతో నిర్మాణం పూర్తి కావాలంటే లబ్ధిదారులు గరిష్ఠంగా 6.5 చదరాల (స్క్వేర్స్) లోపే ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. 15 ఎకరాల భూమి గుర్తింపు..పట్టణంలో నివాస స్థలం లేని నిరుపేదలు అధికంగా ఉన్నారని, వారి కోసం కళ్యాణదుర్గం పరిధిలో 15 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఆ భూమిలో ఉన్న గుట్టను సొంత సంస్థ సహకారంతో చదును చేయించి, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి 2 సెంట్ల చొప్పున స్థలం కేటాయించి ఇళ్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు, తెదేపా నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాకమిటి ఎన్నికల్లో సత్తా చాటిన టీడీపీ బలపరిచిన అభ్యర్థులు






**కుందుర్పి సెప్టెంబర్ 29 తెలుగు రాష్ట్రం విలేఖరి.**

కుందుర్పి మండలం లోని పాఠశాల విద్యాకమిటి కమిటీ ఎన్నికల్లో భాగంగా కుందుర్పి మండలం అన్ని గ్రామాలలో ఉండే ప్రాథమిక పాఠశాలు, కేజీబీవీ, స్కూల్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నందు కమిటీ కమిటీ చైర్మన్లు లను సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ కమిటీ చైర్మన్లు, కమిటీ సభ్యుల ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి గ్రామ టీడీపీ నాయకులు కార్యకర్తలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించజేసిన ఎమ్మెల్యే నాయకర్





**నర్సాపురం/మొగల్తూరు (తెలుగు రాష్ట్రం):**

పశ్చిమగోదావరి జిల్లానరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో 108 మంది నియోజవర్గం సంబంధించిన లబ్ధిదారులకు రూ. 40,93,614/రూపాయలు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మంగళవారం సాయంత్రం జనసేన పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "పేదవాడికి వైద్యం భారం కాకూడదన్నదే మన కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. మీకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా సంకోచించకుండా నేరుగా నా దగ్గరకు రండి. అత్యవసర వైద్యానికి తక్షణమే ఎల్ ఓ సి మంజూరు చేయించి, మీకు అండగా నిలుస్తాను" అని ప్రజలకు భరోసా కల్పించారు.

# "దోమల' నివారణకు స్మోకింగ్ స్ప్రే




**మొగల్తూరు సెప్టెంబర్ (తెలుగు రాష్ట్రం):**

మొగల్తూరు మండలం, కొత్తోట గ్రామ పంచాయితీలో సైక్లోన్ అర్నాబ్ ముగసిన అనంతరం చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా గ్రామంలో ప్రజలకు విశ్వ జ్వరాలు రాకుండా మంగళవారం రాత్రి దోమల నివారణ స్మోకింగ్ స్ప్రే కొట్టించు కార్యక్రమం నిర్వహించారు .కొత్తోట గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి మేడిది. నవీన్ కిరణ్, కొత్తోట గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి అంబటి శ్రీకళ మరియు పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

# ప్రభుత్వ పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా విళ్ళ లోవరాజు

**అంబాజీపేట, సెప్టెంబర్ 29 ( తెలుగు రాష్ట్రం విలేఖరి ):**



అంబాజీపేట ప్రభుత్వ పాఠశాల నిర్వహణ కమిటీ ఛైర్మన్‌గా విళ్ళ లోవరాజు (బాబు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యుల సమక్షంలో ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ విళ్ళ లోవరాజు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు, కమిటీ సభ్యుల సహకారంతో పాఠశాలను మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన విళ్ళ లోవరాజును ప్రధానోపాధ్యాయులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అభినందించారు

# సి వి ఏ పి యూనిట్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే శ్రీ గిడ్డి సత్యనారాయణ

**పి. గన్నవరం : సెప్టెంబర్ 29 తెలుగు రాష్ట్రం విలేఖరి.**



పి. గన్నవరం నియోజకవర్గం కాన్స్టిట్యూయెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ (సి వి ఏ పి ) యూనిట్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే శ్రీ గిడ్డి సత్యనారాయణ ఈరోజు సందర్శించారు. ఈ సందర్భంగా సి వి ఏ పి సభ్యులు నిర్వహిస్తున్న కార్యకలాపాలు, చేపడుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో అమలవుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమం, సంక్షేమ పథకం, ప్రభుత్వ కార్యక్రమానికి సంబంధించిన సమగ్ర డేటాను సేకరించి, ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని యంగ్ ప్రొఫెషనల్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాము అని అన్నారు

### ‘డోంట్ ట్రబుల్ ది ట్రబుల్’ చూసి ఏడ్చేశా..

# ఇది పక్కా హిట్: రాజమౌళి




ప్రముఖ మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్ కథానాయకుడిగా, ఎస్.ఎస్. రాజమౌళి సమర్పణలో వస్తున్న ఫాంటసీ ఎంటర్‌టైనర్ ‘డోంట్ ట్రబుల్ ది ట్రబుల్’. శశాంక్ ఏలేటి దర్శకత్వంలో ఆర్కా మీడియా వర్క్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్లపై శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని, ఎస్.ఎస్. కార్తికేయ ఈ చిత్రాన్ని నిర్మించారు. అక్టోబర్ 2న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకకు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరై సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్, రాజమౌళి సినిమాపై వ్యక్తం చేసిన బలమైన నమ్మకం అంచనాలను పెంచింది. దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. “మూడేళ్ల క్రితం దర్శకుడు శశాంక్ వచ్చి ‘ఒక దయ్యాన్ని కిడ్నాప్ చేసిన మనిషి కథ’ అని ఒక్క లైన్‌లో చెప్పాడు. ఆ తర్వాత మూడు గంటలు కథ వినిపించాడు. వెంటనే ఓకే చేశాను. ఈ సినిమా చూసి నేను ఏడ్చాను. అంతగా ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యాను. ఇది కచ్చితంగా చాలా పెద్ద హిట్ అవుతుంది. ఫహాద్ ఫాజిల్ నటన అద్భుతం. ఆయన తెలుగు ప్రేక్షకులకు ఎంతో దగ్గరయ్యారు. ఇక కార్తికేయ ఒక మంచి బిజినెస్ మ్యాన్. అతను ఉన్నత స్థాయికి వెళతాడు. అక్టోబర్ 2న ప్రేక్షకులు థియేటర్లలో ఒక గొప్ప సినిమాను ఎంజాయ్ చేస్తారు” అని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్టీఆర్ మాట్లాడుతూ.. తమ్ముడు కార్తికేయ నిర్మాతగా తొలి అడుగు వేయడం గర్వంగా ఉందన్నారు. “గాయం నుంచి కోలుకున్నా, ‘డ్రాగన్’ చెప్పిన సమయానికే విడుదలవుతుంది. ఇక ఈ సినిమా విషయానికొస్తే, కోవిడ్ సమయంలో ఒక అద్భుతమైన టాలెంట్ మనలోకి వచ్చింది. ఆయనే ఫహాద్ ఫాజిల్. దేశంలో నాకు అతి తక్కువ మంది నటులు ఇష్టం. అందులో మొదటి వ్యక్తి ఫహాద్. ఆయన దేశం గర్వించదగ్గ నటుడు. ఆయన తెలుగులో లీడ్ యాక్టర్‌గా చేస్తున్న తొలి సినిమా గొప్ప విజయం సాధించాలి. దర్శకుడు శశాంక్‌కు, నిర్మాతగా మారిన నా తమ్ముడు కార్తికేయకు ఈ చిత్రం మైలురాయిగా నిలవాలి. ‘బాహుబలి’, ‘ట్రిపులార్’ చిత్రాల విజయం వెనుక కార్తికేయ ఉన్నాడు” అని ప్రశంసించారు నిర్మాత ఎస్.ఎస్. కార్తికేయ మాట్లాడుతూ.. “నిర్మాతగా ఇది నా మొదటి సినిమా. తారక్ అన్నను నోరువిప్పి అడగకుండానే, తమ్ముడి సినిమా అని ఈవెంట్‌కు వచ్చి సపోర్ట్ చేసినందుకు ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాను. ఫహాద్ ఫాజిల్ సినిమాలంటే నాకు పిచ్చి. ఆయనతో సినిమా చేయడం అదృష్టం. హైదరాబాద్‌లోని 75 రియల్ లొకేషన్లలో షుటింగ్ చేశాం. ఇది పూర్తి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్” అన్నారు. హీరో ఫహాద్ ఫాజిల్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు చూపిస్తున్న అభిమానానికి ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో పాల్గొన్న దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు మాట్లాడుతూ.. “రాజమౌళి అవసరం లేకుండా, శశాంక్‌తోనే ‘బాహుబలి’ లాంటి సినిమా తీయగలమని శోభు, ప్రసాద్, కార్తికేయ ఎంతో కసితో ఈ సినిమా తీశారు. ఇది తప్పకుండా హిట్ అవుతుంది” అని చమత్కరించారు. సంగీత దర్శకుడు కీరవాణి మాట్లాడుతూ.. “ఈ సినిమా సక్సెస్ పక్కా” అంటూ ఆశీర్వదించారు. దర్శకుడు శశాంక్, సంగీత దర్శకుడు కాలభైరవ, చిత్ర యూనిట్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాడీ షేమింగ్‌కు గురైన ఐశ్వర్య

### “గర్భవతా?”.. పారిస్‌లో ఐశ్వర్యరాయ్ లుక్‌పై ట్రోలింగ్



ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పారిస్ ఫ్యాషన్ వీక్‌లో భారతీయ నటి, మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ బచ్చన్ మరోసారి తనదైన ముద్ర వేశారు. అయితే, ఈ ప్రతిష్ఠాత్మక వేదికపై ఆమె నడకను ప్రశంసించే వారికంటే, ఆమె శరీరాకృతిని విమర్శించే వారే ఎక్కువగా కనిపించారు. లోరియల్ పారిస్ నిర్వహించిన షోలో పాల్గొన్న ఐశ్వర్య, ఆ తర్వాత సోషల్ మీడియాలో తీవ్రమైన బాడీ షేమింగ్‌కు గురయ్యారు. పారిస్‌లోని ప్లేస్ జోఫ్రీలో, ఈఫిల్ టవర్ నేపథ్యంగా సెప్టెంబర్ 28న లోరియల్ పారిస్ ‘వాక్ యువర్ వర్త్’ థీమ్‌తో ఓ ఫ్యాషన్ షోను నిర్వహించింది. మహిళల ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వం, వైవిధ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఇందులో లోరియల్‌కు దశాబ్దాలుగా ప్రచారకర్తగా ఉన్న ఐశ్వర్య రాయ్, నల్లటి వెల్వెట్ దుస్తులు, తలపై కిరీటం, రెడ్ హెయిర్, బోల్డ్ రెడ్ లిప్‌స్టిక్‌తో ర్యాంప్‌పై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమెతో పాటు కెండల్ జెన్నర్, ఇవా లాంగోరియా, కారా డెలివింగ్నే వంటి అంతర్జాతీయ తారలు కూడా ఈ షోలో పాల్గొన్నారు. అయితే, ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ఆన్‌లైన్‌లో వైరల్ అయిన వెంటనే, కొందరు నెటిజన్లు ఐశ్వర్య శరీరాకృతిని లక్ష్యంగా చేసుకుని అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రారంభించారు. “ఆమె గర్భవతా?”, “పొట్ట కనిపిస్తోంది” అంటూ కొందరు కామెంట్స్ చేయగా, మరికొందరు “ష్రెక్‌లోని ఫియోనాలా ఉంది” వంటి దారుణమైన పోలికలు తెచ్చారు. ఆమె బరువు, దుస్తులు, మేకప్‌పై కూడా విమర్శలు గుప్పించారు. మహిళా సాధికారతను చాటిచెప్పే వేదికపైనే ఒక మహిళను శారీరకంగా కించపరిచేలా వ్యాఖ్యలు రావడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఇటీవలే నటి కత్రినా కైఫ్ ప్రసవానంతరం తన శరీరాకృతిపై ఇలాంటి ట్రోలింగ్‌నే ఎదుర్కొన్నారు. ఆ సమయంలో సల్మాన్ ఖాన్ ‘బిగ్ బాస్’ వేదికగా, తల్లులయ్యాక మహిళలను ఎలా టార్గెట్ చేస్తారో ప్రస్తావించారు. ఇప్పుడు ఐశ్వర్య విషయంలోనూ అదే పునరావృతం కావడం సోషల్ మీడియాలోని విష సంస్కృతికి అద్దం పడుతోంది. అయితే, ఈ విమర్శలను పట్టించుకోకుండా ఎప్పటిలాగే ఐశ్వర్య తన ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నారు.

# కీర్తి సురేశ్, రాధికా ఆప్టే ‘అక్క’.. స్ట్రీమింగ్ డేట్




కీర్తి సురేశ్, రాధికా ఆప్టే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ‘అక్క’ వెబ్ సిరీస్‌పై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. యశ్ రాజ్ ఫిల్మ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ పీరియడ్ థ్రిల్లర్ విడుదల తేదీకి సంబంధించి ఒక ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతోంది. సింగపూర్‌కు చెందిన ఒక మీడియా సంస్థ కథనం ప్రకారం, ఈ సిరీస్ 2026 అక్టోబర్ 30న నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. అయితే, ఈ అంశంపై నెట్‌ఫ్లిక్స్ గానీ, నిర్మాణ సంస్థ గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ సిరీస్ కథాంశం 1980ల నాటి నేపథ్యంలో సాగుతుంది. దక్షిణ భారతదేశంలోని ‘పెర్నూరు’ అనే కల్పిత పట్టణంలో ఈ కథను అల్లారు. ఈ పట్టణం పూర్తిగా మహిళల ఆధిపత్యంలో ఉండటం గమనార్హం. రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలన్నీ వారి నియంత్రణలోనే ఉంటాయి. ఇక్కడ ‘అక్కలు’గా పిలవబడే ఒక శక్తివంతమైన మహిళా బృందం, పట్టణంలోని అక్రమ బంగారం రవాణా వ్యాపారాన్ని శాసిస్తుంటుంది. తమ సంపదను, గౌరవాన్ని కాపాడుకోవడానికి ప్రత్యేకంగా శిక్షణ పొందిన మహిళా సైన్యంతో, భయం, విధేయత పునాదులపై వారు తమ సామ్రాజ్యాన్ని ఏలుతుంటారు. ఇటువంటి పరిస్థితుల్లో, వ్యక్తిగత పగతో ఒక అపరిచితుడు ఆ పట్టణంలోకి అడుగుపెడతాడు. అక్కల మధ్య ఉన్న అంతర్గత విభేదాలను, వైరాన్ని తనకు అనుకూలంగా మార్చుకుని వారి ఆధిపత్యాన్ని సవాలు చేస్తాడు. దీంతో నమ్మకద్రోహాలు, హింస చోటుచేసుకుని, అధికారం కోసం భీకరమైన పోరాటం మొదలవుతుంది. ఈ శక్తివంతమైన పత్రాల్లో కీర్తి సురేశ్, రాధికా ఆప్టే నటిస్తుండగా, సీనియర్ నటి తన్వి అజ్మీ ఒక కీలక పాత్రలో కనిపిస్తారు. గతేడాది (2025) విడుదలైన ఈ సిరీస్ ఫస్ట్ లుక్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ధర్మరాజ్ శెట్టి ఈ సిరీస్‌తో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న విడుదల తేదీపై అధికారిక ప్రకటన వెలువడితేనే పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



## నాన్న డబ్బులిస్తేనే ఆ సినిమాలో నటిస్తానని చెప్పా: విక్టరీ వెంకటేశ

టాలీవుడ్ కథానాయకుడు విక్టరీ వెంకటేశ్ తన చిన్ననాటి ఒక మధుర జ్ఞాపకాన్ని అభిమానులతో పంచుకున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఆయన కథానాయకుడిగా, శ్రీనిధి శెట్టి కథానాయికగా నటించిన చిత్రం ‘ఆదర్శ కుటుంబం - హౌస్ నెం. 47’. ఈ చిత్రం అక్టోబర్ 9న విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ప్రముఖ యాంకర్ సుమ కనకాలకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో వెంకటేశ్ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సుమ, ‘ప్రేమ నగర్’ చిత్రంలో బాలనటుడిగా ఉన్నప్పటి ఫోటోను చూపించగా, వెంకటేశ్ ఆ నాటి స్మృతులను నెమరువేసుకున్నారు. “ఒకరోజు నేను పాఠశాలలో ఆడుకుంటుండగా, మా ఫ్యామిలీ మేనేజర్ వచ్చి నాన్న (డి. రామానాయుడు) పిలుస్తున్నారని చెప్పారు. ఎందుకని ఆరా తీయగా, సినిమాలో ఒక చిన్న పాత్రలో నటించాలని తెలిపారు. అప్పట్లో మా నాన్న షుటింగ్ ముగిశాక జూనియర్ ఆర్టిస్టులకు పారితోషికం పంపిణీ చేయడం నాకు గుర్తుంది. దాంతో నేను కూడా, ‘నాకు కూడా డబ్బులు ఇస్తారా?’ అని అడిగాను” అని వెంకటేశ్ నవ్వుతూ గుర్తు చేసుకున్నారు. మేనేజర్ ఆ విషయాన్ని తన తండ్రికి చెప్పగా, ఆయన నాకు 1,000 రూపాయలను పారితోషికంగా ఇచ్చారని వెంకటేశ్ తెలిపారు. ఆ తర్వాతే ‘ప్రేమ నగర్’ సినిమాలో కైకాల సత్యనారాయణ చిన్నప్పటి పాత్రలో నటించానని ఆయన వివరించారు. వెంకటేశ్ పంచుకున్న ఈ సరదా సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## సీఎం విజయ్ కొడుకు దర్శకత్వంలో సందీప్ కిషన్..

### ‘సిగ్మా’కు సెన్సార్ పూర్తి




యంగ్ హీరో సందీప్ కిషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘సిగ్మా’ సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ‘సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్’ (సీబీఎఫ్‌సీ) ఈ చిత్రానికి యు/ఏ సర్టిఫికేట్ జారీ చేసింది. దీంతో సినిమా విడుదలకు మార్గం సుగమమైంది. తమిళనాడు ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు సి. జోసెఫ్ విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతుండటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. నిర్మాత జీకేఎం తమిళ్ కుమరన్ ఈ విషయాన్ని తన ‘ఎక్స్’ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. అక్టోబర్ 2న థియేటర్లలోకి రానున్నట్లు తెలుపుతూ, యు/ఏ సర్టిఫికేట్ పొందిన కొత్త పోస్టర్‌ను ఆయన పంచుకున్నారు. ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మక లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించారు. ఇటీవల విడుదలైన ట్రైలర్ ప్రకారం.. ఇది యాక్షన్, అడ్వెంచర్, హెయిస్ట్ కామెడీ జానర్‌లో రూపొందింది. రూ. 500 కోట్ల విలువైన డ్రగ్స్, గ్యాంబ్లింగ్ రాకెట్ చుట్టూ కథ నడుస్తుంది. మోసపోయిన హీరో (సందీప్ కిషన్) తన స్నేహితులతో కలిసి ఎలా ప్రతీకారం తీర్చుకున్నాడు అనేది కథాంశం. ఈ చిత్రంలో సందీప్ కిషన్‌కు జోడీగా ఫరియా అబ్దుల్లా నటించగా, సంపత్ రాజ్, రాజు సుందరం, శివ పండిట్ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందించగా, కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. కోస్తా ఆంధ్ర, తెలంగాణలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్, సీడెడ్ ప్రాంతంలో ఎన్వీఆర్ సినిమాస్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నాయి.

## సమ్మక్క-సారలమ్మను దర్శించుకున్న

# హీరో నాని.. ప్రత్యేక పూజలు



ప్రముఖ నటుడు నాని తన ‘ది ప్యారడైజ్’ చిత్ర బృందంతో కలిసి మేడారంలోని సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకున్నారు. ములుగు జిల్లా, తాడ్వాయి మండలంలోని మేడారం ఆలయాన్ని మంగళవారం సందర్శించారు. నానితో పాటు నటుడు సంపూర్ణేశ్ బాబు, ఇతర చిత్ర యూనిట్ సభ్యులు ఈ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న చిత్ర బృందానికి ఆలయ అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో సమ్మక్క-సారలమ్మ దేవతలకు నాని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం, ఆలయ పూజారులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. ఇటీవల విడుదలైన ‘ది ప్యారడైజ్’ చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగానే చిత్ర బృందం ఈ పర్యటన చేపట్టింది. తమ అభిమాన నటుడు నాని మేడారం వచ్చారని తెలుసుకున్న అభిమానులు, స్థానికులు ఆయన్ను చూసేందుకు పెద్ద సంఖ్యలో ఆలయ పరిసరాలకు చేరుకున్నారు.

# రూ. 7000 కోట్ల దావా

### నటి ఊర్వశి రౌతేలాకు ఏఐ కంపెనీ సీఈఓ ఘాటు రిప్లై



బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా, లాస్ ఏంజిల్స్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సంస్థ మధ్య వివాదం ముదురుతోంది. తన పేరు, చిత్రాలు, వీడియోలను అనుమతి లేకుండా వాడుకున్నారంటూ ఊర్వశి టీమ్ చేసిన ఆరోపణలపై బాలీవుడ్.ఏఐ, హాలీవుడ్.ఏఐ ఫౌండర్, సీఈఓ షీరాజ్ హసన్ తాజాగా స్పందించారు. ఊర్వశికి గట్టిగా కౌంటర్ ఇస్తూ, ఏఐ భవిష్యత్తుపై అవగాహన పెంచుకోవాలని సలహా ఇచ్చారు. తాజాగా, ఊర్వశి టీమ్ ఒక ప్రకటన విడుదల చేసింది. తమ అనుమతి లేకుండా ఊర్వశి గుర్తింపును, కంటెంట్‌ను ఒక ఏఐ కంపెనీ వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుకుందని, దీని ద్వారా ఆ సంస్థ బిలియన్ల డాలర్ల విలువను సృష్టించిందని ఆరోపించింది. ఈ కారణంగా ఆ సంస్థపై రూ. 7,000 కోట్ల నష్టపరిహారం కోరుతూ చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేసింది. “మా అనుమతి లేకుండా ఊర్వశి పేరును మీ వ్యాపారానికి వాడుకోవద్దు” అని ఆ ప్రకటనలో హెచ్చరించింది. అసలు, బాలీవుడ్.ఏఐ సంస్థకు ఊర్వశి ఇచ్చిన ఓ వైరల్ ఇంటర్వ్యూతో ఈ వివాదానికి బీజం పడింది. అందులో బాలీవుడ్, ఏఐ గురించి అడగ్గా.. “బాలీవుడ్? నా అభిప్రాయం ప్రకారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంటే.. నిజంగా.. అదీ.. దానితో బాలీవుడ్ బాధపడుతోంది. నాకు లీవుడ్ అంటే చాలా ఇష్టం” అంటూ ఆమె కాస్త తడబడుతూ సమాధానం ఇచ్చారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే షీరాజ్ హసన్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఊర్వశికి గట్టి సమాధానం ఇచ్చారు. “ఊర్వశి, ఆ మాటలు మేము నీతో బలవంతంగా ఏమీ పలికించలేదు. ఒక సమాధానం ఇచ్చే ముందు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి, భవిష్యత్ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యాపారం గురించి తెలుసుకోవాలని నేను గట్టిగా సిఫార్సు చేస్తున్నాను” అని ఆయన పోస్ట్ చేశారు. అంతటితో ఆగకుండా, “బాలీవుడ్.ఏఐ, హాలీవుడ్.ఏఐ సంస్థలు వినోద పరిశ్రమ భవిష్యత్తు. ఏఐ సినిమాలు, డిజిటల్ స్టార్లు వయసు పెరగకుండా ఉంటారు, బహుళ భాషలు మాట్లాడగలరు, 24/7 పనిచేస్తారు, వారికి ఎలాంటి ఇగోలు ఉండవు. నువ్వు చెప్పిన సమాధానంతో పోరాడగలవేమో కానీ, రాబోయే భవిష్యత్తుతో పోరాడలేవు. దాన్ని స్వీకరించు” అంటూ బాలీవుడ్‌లో వినోద పరిశ్రమ పరిణామాన్ని అంగీకరించాలని ఆయన హితవు పలికారు. ఈ వ్యవహారంపై ఊర్వశి టీమ్ న్యాయపరంగా ముందుకు వెళుతుండగా, షీరాజ్ హసన్ మాత్రం ఏఐ టెక్నాలజీనే భవిష్యత్తు అని గట్టిగా వాదిస్తున్నారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339